

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 98 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 24 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## ఈపీఎఫ్ఓలో రికార్డు.. ఒక్క నెలలో 21 లక్షల మంది కొత్త సభ్యులు




- ఈపీఎఫ్ఓలో భారీగా పెరిగిన కొత్త సభ్యుల సంఖ్య
- ఒక్క జులై నెలలోనే నికరంగా 21.04 లక్షల చేరికలు
- కొత్తగా చేరిన వారిలో 61 శాతం మంది యువతే
- 16 లక్షల మంది ఉద్యోగాలు మారి తిరిగి ఈపీఎఫ్ఓలోకి
- మహిళా ఉద్యోగుల సంఖ్యలోనూ వృద్ధి
- కొత్త చేరికల్లో మహారాష్ట్ర అగ్రస్థానం

దేశంలో ఉపాధి అవకాశాలు పుంజుకుంటున్నాయని సూచిస్తూ ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ)లో కొత్త సభ్యుల చేరిక భారీగా పెరిగింది. ఈ ఏడాది జులై నెలలో రికార్డు స్థాయిలో నికరంగా 21.04 లక్షల మంది కొత్తగా ఈపీఎఫ్ పరిధిలోకి వచ్చారు.

## హెచ్-1బీ ఫీజుల పెంపు.. భారత ఐటీపై తక్షణ ప్రభావంపై నివేదిక ఏం చెబుతోందంటే..!



- హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంపు
- భారత ఐటీ కంపెనీలపై తక్షణ ప్రభావం స్వల్పమేనన్న ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక
- స్థానికంగా నియామకాలు, ఆఫ్‌షోరింగ్‌పై ఆధారపడటమే కారణమని వెల్లడి
- ఆఫ్‌షోరింగ్, ఆటోమేషన్ వైపు కంపెనీల మొగ్గు
- భారత్‌లోని టెక్కీలకు జీసీసీలలో పెరగనున్న ఆకర్షణ

## ఈ నగరంలో రెండు గంటలకు మించి ఫోన్ చూడకూడదు!



- జపాన్‌లోని టోయోవాకే నగరంలో స్మార్ట్‌ఫోన్ వాడకంపై ఆంక్షలు
- వినోదం కోసం రోజుకు రెండు గంటలకే పరిమితం చేయాలని ఆర్డినెన్స్
- దేశంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి నగరంగా రికార్డు
- చదువు, ఆఫీస్ పనులకు ఈ నిబంధన నుంచి మినహాయింపు
- నియమం పాటించకపోయినా ఎలాంటి జరిమానాలు ఉండవు
- అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త మార్గదర్శకాలు

## ప్రధాని ఇంటి ముందు కూడా గుంతలు.. మీడియా మాత్రం కర్ణాటకనే చూపిస్తోంది: డీకే శివకుమార్

- బెంగళూరు గుంతల సమస్యపై స్పందించిన డీకే శివకుమార్
- ఇది దేశవ్యాప్త సమస్య అని, కర్ణాటకను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం
- భారీ వర్షాల్లోనూ రోజుకు వేల గుంతలు పూడుస్తున్నామని వెల్లడి
- రోడ్ల మరమ్మతులకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ప్రకటన


2


## 'విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ'పై క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని మంత్రి లోకేశ్ హామీ
- రూ.11,440 కోట్లతో కేంద్రం పునరుద్ధరణ ప్యాకేజీ ప్రకటించిందని వెల్లడి
- ప్రతిపక్ష వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని తీవ్ర విమర్శలు
- మహిళల గౌరవంపై శాసన మండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం
- కియా రాకతో అనంతపురం రూపురేఖలు మారాయని వెల్లడి
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కుమారస్వామికి లోకేశ్ ధన్యవాదాలు


2లో


# ప్రైవేట్ ఆస్పత్రులకు సీఎం చంద్రబాబు వార్నింగ్

## సిజేరియన్లు తగ్గించకుంటే లైసెన్స్ రద్దు

ఏపీలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్లు పెరగడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు.

అనవసర సిజేరియన్లను ప్రోత్సహిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆరోగ్యశాఖకు ఆదేశాలు ఇచ్చారు.

వైద్యులు లాభాల కోసం కాకుండా, ప్రజల ఆరోగ్యం కోసం పనిచేయాలని సూచించారు.



ఏపీలో సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని.. వాటిలో 90 శాతం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించదని హెచ్చరించారు. సహజ ప్రసవాన్ని ప్రోత్సహించే దిశగా మిగతా.. 2లో

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు.. ట్రంప్, నవారోపై శశిథరూర్ విమర్శలు




ట్రంప్ రాజకీయ కారణాలతో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్న కాంగ్రెస్ ఎంపీ

సుంకాలు, ఫీజు పెంపు అంశాలు అమెరికా సమస్యలు పరిష్కరించగలవని ట్రంప్ భావిస్తున్నారని ఎద్దేవా

అధిక ఫీజుల కారణంగా కంపెనీలు ఉద్యోగాలను అవుట్ సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయన్న థరూర్

అమెరికా అధిక సుంకాల తర్వాత హెచ్-1బీ వీసాల ఫీజును పెంచడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ రాజకీయ కారణాలతోనే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సుంకాలు, వీసాల ఫీజు మిగతా.. 2లో

# కుంభమేళాకు వేలకోట్లు ఇచ్చారు.. మేడారం జాతరకు ఎందుకు ఇవ్వరు..?

- కుంభమేళాకు వేల కోట్లు ఇస్తున్న కేంద్రం, మేడారం జాతరను విస్మరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు.
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.
- ఆలయ విస్తరణ పనుల్లో ఆదివాసీ సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తూ, రాతి కట్టడాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.
- ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.
- గత ప్రభుత్వాలు మేడారం ఆలయ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని సీఎం ఆరోపించారు.
- రాబోయే మహా జాతర నాటికి పనులను పూర్తి చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలోని మేడారంలో పర్యటించారు. మేడారం ఆలయ అభివృద్ధి, విస్తరణపై స్థానిక పూజారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను మిగతా.. 2లో

## 'ఆయుధాలు వదిలేస్తాం' 'పోరాటం కొనసాగించే తీరుతాం' : మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు



వరుస ఎన్‌కౌంటర్ల వల్ల పార్టీ బలహీనపడింది.

కొందరు నాయకులు చర్చలకు సిద్ధమని చెప్పగా, మరికొందరు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పౌరహక్కుల సంఘాలు మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

భవిష్యత్తులో శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు పేర్కొన్నారు.

హైదరాబాద్ : వరుస నష్టాలతో కునారిల్లుతున్న మావోయిస్టు పార్టీకి ఛత్తీస్ గఢ్‌లో జరిగిన తాజా ఎన్ కౌంటర్ రూపంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఒకేసారి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి చెందడంతో ఆ పార్టీ మనుగడే అగమ్యగోచరంగా మారింది. ఈ సంవత్సరం మిగతా.. 2లో

## కుండపోత వర్షం, క్లౌడ్ బరస్ట్ - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!



తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. తాజాగా వాతావరణ శాఖ ఏపీలోని పలు జిల్లాలతో పాటుగా హైదరాబాద్ నగరానికి భారీ వర్ష ముప్పు ఉందని హెచ్చరించింది. ఏపీలోని పిలు జిల్లాలకు పిడుగులు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ తాజా హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. మరోసారి హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు.

# పాకిస్థాన్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన భారత్.. ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..

పాక్ విమానాలపై అక్టోబర్ 24 వరకు గగనతల నిషేధాన్ని భారత్ పొడిగించింది.

ఈ నిర్ణయం వల్ల పాకిస్తాన్‌కు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లనుంది.

పహల్గామ్ దాడి తర్వాత భారత్ పాక్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయి.





జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పో యిన సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ పై ఆ సమ యంలో భారత్ కఠిన ఆంక్షలు విధిం చింది. సింధూ నదీ జలాల పంపిణీ నిలిపివేత, అటారీ- వాఘా బోర్డర్ మూసి వేత, ఇరు దేశాల మధ్య వాణి జ్యం నిలిపివేత అలాగే భారత గగనతలంపై మిగతా.. 2లో

## వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు



ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనమండలిలో వాడివేడి చర్చ

గత ప్రభుత్వం రూ.4000 కోట్ల బకాయిలు పెట్టిందన్న మంత్రి లోకేశ్

వైసీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన మండలి ఛైర్మన్

కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1200 కోట్లు విడుదల చేశామని వెల్లడి

మిగిలిన బకాయిలు 3 నెలల్లో చెల్లిస్తామని హామీ

# ఈపీఎఫ్ఓలో రికార్డు.. ఒక్క నెలలో
# 21 లక్షల మంది కొత్త సభ్యులు

మొదటి పేజి తరువాయి

గతేడాది జులైతో పోలిస్తే ఇది 5.55 శాతం అధికమని ఈపీఎఫ్ఓ మంగళవారం విడుదల చేసిన ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఉద్యోగ భద్రత, ప్రయోజనాలపై ఉద్యోగుల్లో అవగాహన పెరగడం కూడా ఈ వృద్ధికి కారణంగా నిలుస్తోంది. ఈ గణాంకాలలో అత్యంత ముఖ్యమైన అంశం యువత భాగస్వామ్యం. జులైలో కొత్తగా చేరిన 9.79 లక్షల మంది చందాదారులలో ఏకంగా 61.06 శాతం, అంటే 5.98 లక్షల మంది 18-25 ఏళ్ల మధ్య వయసు వారే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది మొదటిసారిగా వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాల్లోకి అడుగుపెట్టిన వారేనని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది దేశ శ్రామిక శక్తిలో యువత కీలక పాత్ర పోషిస్తోందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. అంతేకాకుండా, ఉద్యోగాలు మారినప్పటికీ చాలామంది ఈపీఎఫ్ ప్రయోజనాలను కొనసాగించేందుకే మొగ్గు చూపుతున్నారు. జులైలో సుమారు 16.43 లక్షల మంది పాత సభ్యులు తమ ఉద్యోగాలు మారి తిరిగి ఈపీఎఫ్ఓ సంస్థల పరిధిలోకి వచ్చారు. తమ పీఎఫ్ ఖాతాలను ముగించుకోకుండా, కొత్త కంపెనీకి బదిలీ చేసుకోవడం ద్వారా వారు తమ దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను కాపాడుకుంటున్నారు. గతేడాదితో పోలిస్తే ఇలా తిరిగి చేరిన వారి సంఖ్య 12.12 శాతం పెరిగింది. శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం కూడా పెరుగుతోంది. జులై నెలలో కొత్తగా 2.80 లక్షల మంది మహిళలు ఈపీఎఫ్ఓలో చేరగా, నికరంగా 4.42 లక్షల మంది మహిళా చందాదారులు పెరిగారు. ఇది మరింత సమ్మిళిత శ్రామిక శక్తి వైపు దేశం పయనిస్తోందనడానికి సంకేతమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే, కొత్త చేరికల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం నికర చేరికల్లో 20.47 శాతం వాటాతో ఆ రాష్ట్రం ముందుంది. కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు కూడా గణనీయమైన సంఖ్యలో కొత్త సభ్యులను చేర్చాయి. దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం కొత్త చేరికల్లో దాదాపు 60.85 శాతం ఈ ఐదు రాష్ట్రాల నుంచే ఉండటం విశేషం.ం

## హెచ్-1బీ ఫీజుల పెంపు..
## భారత ఐటీపై తక్షణ ప్రభావంపై నివేదిక ఏం చెబుతోందంటే..!

అమెరికా హెచ్-1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచినా, భారత ఐటీ సేవల సంస్థలపై తక్షణ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఓ ప్రముఖ నివేదిక స్పష్టం చేసింది. గత దశాబ్ద కాలంగా భారత ఐటీ కంపెనీలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించుకోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక మంగళవారం వెల్లడించింది. అమెరికాలోనే స్థానికంగా నిపుణులను నియమించుకోవడం (లోకలైజేషన్), ఎక్కువ ప్రాజెక్టులను భారత్‌కు తరలించడం (ఆఫ్‌షోరింగ్) వంటి వ్యూహాలను అనుసరించడం వల్లే ఈ మార్పు సాధ్యమైందని తెలిపింది. అయితే, తక్షణ ప్రభావం తక్కువే అయినప్పటికీ మధ్య కాలంలో మాత్రం సవాళ్లు తప్పవని నివేదిక హెచ్చరించింది. అమెరికాలో ప్రాజెక్టుల నిర్వహణ వ్యయం భారీగా పెరిగిపోతుందని, ఇది కంపెనీల ఆర్థిక ప్రణాళికలపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఈ పెరిగిన ఖర్చులను అధిగమించేందుకు ఐటీ సంస్థలు తమ వ్యాపార నమూనాలను పునఃసమీక్షించుకోవాల్సి వస్తుందని వివరించింది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు కంపెనీలు కొన్ని కీలక వ్యూహాలను అనుసరించవచ్చని నివేదిక అంచనా వేసింది. ఆఫ్‌షోరింగ్‌ను మరింత వేగవంతం చేయడం, కెనడా, మెక్సికో వంటి సమీప దేశాల్లో తమ కార్యకలాపాలను విస్తరించడం వంటివి అందులో ముఖ్యమైనవి. అలాగే, భౌగోళికంగా వైవిధ్యం కోసం ఐరోపా, ఆసియా-పసిఫిక్ దేశాల్లో ఇతర కంపెనీలను కొనుగోలు చేయడం, ఉత్పాదకతను పెంచుకునేందుకు ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీలపై పెట్టుబడులు పెట్టడం వంటి చర్యలు చేపడతాయని తెలిపింది. ఈ మార్పుల వల్ల అమెరికాలో ఆన్‌సైట్ అవకాశాలు తగ్గి, భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) టెక్కీలకు మరింత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఫీజుల పెంపు వాస్తవ ప్రభావం 2027 ఆర్థిక సంవత్సరం నుంచి కనిపించవచ్చని అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్ ఆర్థిక మూలాలు బలంగా ఉన్నాయని, 2025 ద్వితీయార్థంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరితే మార్కెట్‌కు అది సానుకూల అంశంగా మారుతుందని నివేదిక అభిప్రాయపడింది.

## ఈ నగరంలో రెండు గంటలకు మించి ఫోన్ చూడకూడదు!

స్మార్ట్‌ఫోన్ వ్యసనం ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న తరుణంలో జపాన్‌లోని ఓ నగరం వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రజలు వినోదం కోసం స్మార్ట్‌ఫోన్‌లు, పర్సనల్ కంప్యూటర్లు, టాబ్లెట్ల వాడకాన్ని రోజుకు కేవలం రెండు గంటలకు పరిమితం చేయాలని కోరుతూ ఒక ఆర్డినెన్స్‌ను ఆమోదించింది. ఐచి రాష్ట్రంలోని టోయోవాకే మున్సిపల్ అసెంబ్లీ ఈ మేరకు మంగళవారం మెజారిటీ ఓటుతో తీర్మానం చేసింది. జపాన్‌లో ఇలాంటి నిబంధన తీసుకువచ్చిన తొలి నగరంగా టోయోవాకే నిలిచింది. ఈ కొత్త నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఇది కేవలం ఒక మార్గదర్శకం మాత్రమేనని, దీన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి జరిమానాలు విధించబోమని నగర పాలక సంస్థ స్పష్టం చేసింది. చదువు, ఆఫీస్ పనులు, ఇంటి పనుల కోసం ఎలక్ట్రానిక్ పరికరాలను వాడుకోవడానికి ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశాన్ని నగర మేయర్ మసఫుమి కౌకి వివరిస్తూ, "ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. స్మార్ట్‌ఫోన్ల వాడకం వల్ల నిద్రలేమి వంటి సమస్యలు వస్తున్నాయో లేదో ప్రజలు గమనించుకోవాలి. మేము స్మార్ట్‌ఫోన్‌లను వ్యతిరేకించడం లేదు, కానీ వాటి వాడకంలో పరిమితులు ఉండాలని కోరుతున్నాం" అని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య సంభాషణలు పెంచడం కూడా ఈ ఆర్డినెన్స్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్స్‌లో భాగంగా, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాత్రి 9 గంటల తర్వాత, 18 ఏళ్లలోపు వారు రాత్రి 10 గంటల తర్వాత స్మార్ట్‌ఫోన్లు, ఇతర గ్యాడ్జెట్లు వాడకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ నిర్ణయంపై స్థానిక ప్రజల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఇది తమ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడమేనని విమర్శిస్తుండగా, మరికొందరు కుటుంబంతో చర్చించడానికి ఇదొక మంచి అవకాశమని భావిస్తున్నారు. ప్రజల అభిప్రాయాలను, నిబంధన ప్రభావాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైతే మార్పులు చేస్తామని నగర కౌన్సిల్ హామీ ఇచ్చింది.

## ప్రధాని ఇంటి ముందు కూడా గుంతలు..
## మీడియా మాత్రం కర్ణాటకనే చూపిస్తోంది: డీకే శివకుమార్

బెంగళూరు నగరంలోని అధ్వాన రోడ్లపై వెల్లువెత్తుతున్న విమర్శలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గట్టిగా తిప్పికొట్టారు. ఈ సమస్య ఒక్క బెంగళూరుకే పరిమితం కాదన్న ఆయన, దేశ రాజధాని ఢిల్లీని ఉదాహరణగా చూపించారు. నిన్న విలేకరులతో మాట్లాడుతూ "నిన్న నేను ఢిల్లీలో పర్యటించాను. ప్రధానమంత్రి నివాసం ఉండే రోడ్డులోనే ఎన్ని గుంతలు ఉన్నాయో మీడియా గమనించాలి" అని వ్యాఖ్యానించారు. రోడ్లపై గుంతలు ఉండటం దేశవ్యాప్త సమస్య అని, కానీ మీడియా మాత్రం కేవలం కర్ణాటకను లక్ష్యంగా చేసుకుని ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. "దేశమంతటా ఇదే పరిస్థితి ఉంది. గతంలో బీజేపీ ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే రోడ్లు ఎందుకిలా ఉంటాయి?" అని ఆయన ప్రశ్నించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ, తమ సిబ్బంది ప్రతిరోజూ వేలాది గుంతలను పూడ్చివేస్తూనే ఉన్నారని శివకుమార్ స్పష్టం చేశారు. టెక్ హబ్ అయిన బెంగళూరు 'గుంతల నగరంగా' మారిపోయిందంటూ ఇటీవల కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి విమర్శించిన విషయం తెలిసిందే. దీనికి తోడు, రోడ్లు సరిగా లేవనే కారణంతో 'బ్లాక్‌బక్' అనే లాజిస్టిక్స్ సంస్థ ఔటర్ రింగ్ రోడ్ నుంచి తమ కార్యకలాపాలను మార్చుకుంటామని ప్రకటించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. అయితే, కంపెనీల బెదిరింపులను, బ్లాక్‌మెయిలింగ్‌లను తాము ఏమాత్రం పట్టించుకోమని గతవారమే శివకుమార్ స్పష్టం చేశారు. నగరాన్ని బాగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా రోడ్ల మరమ్మతులు, నిర్మాణం కోసం రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. నవంబర్ లోగా గుంతలన్నింటినీ పూడ్చివేయాలని కాంట్రాక్టర్లకు తుది గడువు విధించినట్లు తెలిపారు. స్వచ్ఛమైన బెంగళూరు, సాఫీగా సాగే ట్రాఫిక్ తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## హెచ్1బీ వీసా ఫీజు పెంపు..
## ట్రంప్, నవారోపై శశిథరూర్ విమర్శలు


మొదటి పేజి తరువాయి




పెంపు వంటి అంశాలు అమెరికాలోని సమస్యలను పరిష్కరించగల మాయా సాధనాలు అని ట్రంప్ భావిస్తున్నారని విమర్శించారు. ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అన్నారు. హెచ్-1బీ వీసాల కారణంగా ఎక్కువ వేతనాలు తీసుకునే అమెరికన్ల కంటే తక్కువ వేతనాలు జీతాలు తీసుకునే భారతీయుల వైపే అమెరికా కంపెనీలు మొగ్గు చూపుతున్నాయని శశిథరూర్ అన్నారు. ఫీజును లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వారు మాత్రమే అమెరికాకు వస్తారని వారు భావిస్తున్నారని ఎంపీ విమర్శించారు. అయితే ఈ నిర్ణయం వెనుక ట్రంప్ లాజిక్ ఏమిటో, ఇది నిజంగా సాధ్యమవుతుందా అనేది తనకు అర్థం కావడం లేదని శశిథరూర్ అన్నారు. అధిక ఫీజుల కారణంగా ఎక్కువ కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని పేర్కొన్నారు. అమెరికాలోని అనేక సమస్యలకు సుంకాలు పరిష్కారమని, అవి మాయాసాధనంగా ట్రంప్ భావిస్తున్నారని అన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో అమెరికాలో నెలకొన్న ద్రవ్యలోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందని ఆయన విమర్శించారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో భారత్‌లో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందని అన్నారు. అధిక సుంకాల ద్వారా దిగుమతులు ఖరీదైనవిగా మారి, దేశీయ తయారీ పునరుద్ధరించబడుతుందని, తద్వారా అమెరికన్లకు ఉద్యోగాలు లభిస్తాయని ట్రంప్ భావిస్తున్నట్లుగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌పై ట్రంప్ ట్వీట్లు, ఆయన సలహాదారుడు నవారో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని శశిథరూర్ అన్నారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కొంతమేర నష్టం కలిగిస్తాయని, కానీ అధిక సుంకాలు మాత్రం అన్యాయమేనని అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా శశిథరూర్ గుర్తు చేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రులకు సీఎం చంద్రబాబు వార్నింగ్

మొదటి పేజి తరువాయి



వెంటనే చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖపై ఆదేశాలు జారీ చేశారు.

సహజ ప్రసవాలకు ప్రాధాన్యం..

ఎప్పుడైనా సరే ఆపరేషన్ అంటే అది ఆపరేషనే.. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదని సీఎం వ్యాఖ్యానించారు. ప్రసవం సహజంగా జరగడం తల్లీ బిడ్డల ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన వివరించారు. అవసరం లేని పరిస్థితుల్లో సిజేరియన్‌లను తప్పనిసరిగా నియంత్రించాలని ప్రభుత్వం దృఢంగా నిర్ణయించుకుందని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులు వాణిజ్య ప్రయోజనాల కోసం గర్భిణులను సిజేరియన్ వైపు మళ్లిస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని సీఎం మండిపడ్డారు. ఇలాగే కొనసాగితే ఆ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, అవసరమైతే లైసెన్స్ రద్దు చేసే స్థాయిలో కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆరోగ్యశాఖకు ముఖ్య ఆదేశాలు..

ఈ మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కి సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని.. ప్రసవానికి ముందే యోగా శిక్షణ అందించేలా చూడాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సహజ ప్రసవాల ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని.. ఆస్పత్రుల్లో జరిగే సిజేరియన్ శాతంపై ప్రతి నెలా సమీక్ష జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం..

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలనేది మన అందరి ఆకాంక్ష అని సీఎం అన్నారు. గర్భిణులకు సురక్షిత ప్రసవం హక్కు అని, వైద్యులు, ఆసుపత్రులు లాభాల కోసం కాకుండా బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సహజ ప్రసవాలు ప్రోత్సాహం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని వివరించారు.

### రాష్ట్రంలో గణాంకాల వాస్తవాలు..

ప్రస్తుతం రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి. వాటిలో 42 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతుండగా, మిగతావి ఎక్కువగా ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయి. గర్భిణుల్లో అనీమియా శాతం 32 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నప్పటికీ, సిజేరియన్ శాతం నియంత్రణలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోందని.. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని వెల్లడించారు. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోందన్నారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉందని అన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారని.. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారని చెప్పుకొచ్చారు.ం

## 'విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ'పై
## క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై గత కొంతకాలంగా నెలకొన్న ఆందోళనలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శాసనమండలి వేదికగా తెరదించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రణాళిక ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కర్మాగారం పునరుద్ధరణ కోసం రూ.11,440 కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని, ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నేడు శాసనమండలిలో రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ, ప్రతిపక్ష వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. వాస్తవాలను తెలుసుకోకుండా విమర్శలు చేయడం ప్రతిపక్షానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి అనేక పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చినట్లు లోకేశ్ గుర్తుచేశారు. ముఖ్యంగా, అనంతపురం జిల్లాకు కియా మోటార్స్ పరిశ్రమను తీసుకురావడం ద్వారా ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయని తెలిపారు. "కియా రాకముందు అనంతపురం జిల్లాలో ప్రజల తలసరి ఆదాయం రూ.70 వేల కంటే తక్కువగా ఉండేది. ఆ పరిశ్రమ, దాని అనుబంధ యూనిట్ల రాకతో అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, తలసరి ఆదాయం గణనీయంగా వృద్ధి చెందింది" అని ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఇలాంటి పెట్టుబడులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండలిలో తీవ్ర వాగ్వాదంఇదే చర్చ సందర్భంగా, మహిళల గౌరవం అనే అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రతిపక్ష నేతలు మహిళల గౌరవం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. "నిండు సభలో నా తల్లిని దారుణంగా అవమానించినప్పుడు ఈ నేతలకు మహిళల గౌరవం గుర్తుకు రాలేదా? ఆ అవమానంతో ఆమె కోలుకోవడానికి రెండు నెలలు పట్టింది. ఆ బాధ ఏంటో నాకు తెలుసు. మా పార్టీ మహిళలపై అక్రమ కేసులు పెట్టినప్పుడు వీరు ఏం చేశారు? మహిళలను అవమానించే వైసీపీ నేతలకు వారి గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు" అని లోకేశ్ తీవ్ర స్వరంతో అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, విశాఖ ఉక్కు వంటి రాష్ట్ర ఆస్తులను కాపాడటంలో వెనకడుగు వేసేది లేదని ఆయన స్పష్టం

## కుండపోత వర్షం, క్లౌడ్ బరస్ట్ - ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక..!!

మొదటి పేజి తరువాయి

నగర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అటు ఏపీలో పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ అయింది. విజయ నగరం, మన్యం, అల్లూరి, విశాఖ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా.. శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని.. 40-50కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇక, తెలంగాణలోని ఇక వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాబోయే 2 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ జిల్లాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలమైంది. అత్యధికంగా షేక్‌పేటలో 10.6 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా, శ్రీనగర్ కాలనీలో 10.0, ఖైరతాబాద్ సెస్ వద్ద 9.0, బంజారాహిల్స్ వెంకటేశ్వర కాలనీలో 8.2, మైత్రివనం 6.9, ముషీరాబాద్ జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద 6.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

## వైసీపీ హయాంలోనే రూ.4వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

మొదటి పేజి తరువాయి




ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై ఏపీ శాసనమండలిలో వాడివేడి చర్చ జరిగింది. గత వైసీపీ ప్రభుత్వం ఏకంగా రూ.4,000 కోట్లు బకాయి పెట్టి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతోందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ కోరుతూ వైసీపీ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ తిరస్కరించడంతో సభలో గందరగోళం మొదలైంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,000 కోట్లకు చేరాయి. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు, ఆర్టీఎఫ్ కింద రూ.3,000 కోట్లు, ఎంటీఎఫ్ కింద మరో రూ.895 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఇంత భారీ మొత్తంలో బకాయిలు పెట్టిన మీరు ఇప్పుడు ఎలా మాట్లాడతారు?" అని నిలదీశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25 సంవత్సరానికి గాను ఇప్పటికే రూ.1,200 కోట్లు విడుదల చేసిందని, మిగిలిన రూ.1,400 కోట్ల బకాయిలను రాబోయే మూడు నెలల్లోగా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చకు పట్టుబట్టిన వైసీపీ మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణపై లోకేశ్ విరుచుకుపడ్డారు. బీఏసీ సమావేశంలో ఈ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. తమ డొల్లతనం బయటపడుతుందనే భయంతోనే అక్కడ ఈ విషయం లేవనెత్తలేదని ఆరోపించారు. విద్యా రంగంపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. గతంలో విద్యా రంగంపై చర్చ జరుగుతుంటే బొత్స సహా ఇతర వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, దీనిపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని, సరైన ఫార్మాట్‌లో రావాలని సూచించారు. ఈ క్రమంలో బొత్స స్పందిస్తూ, సభలో పరుషపదాలు వాడొద్దని సూచించారు. దీనికి లోకేశ్ బదులిస్తూ.. తాను ఎవరినీ అగౌరవపరచలేదని, "బొత్స గారు" అనే సంబోధించానని స్పష్టం చేశారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, తాను వాడిన పరుషపదజాలం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. తాను అందరినీ గౌరవిస్తానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## పాకిస్థాన్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన భారత్..
## ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..

మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్ విమానాలు ప్రయాణించడాన్ని కూడా నిలిపివేసింది. అయితే తాజాగా ఆ గడువును మరోసారి పొడిగించింది కేంద్ర ప్రభుత్వం. భారత గగనతలంపై పాక్ విమానాలపై నిషేధాన్ని అక్టోబర్ 24 వరకూ పొడిగి స్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో పాకిస్థాన్ నుంచే ఏ విమానం కూడా భారత గగనతలం గుండా ప్రయాణించడానికి నిషేధం. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం భారత గగన తలంపై పౌర విమానాలు అలాగే మిలిటరీ విమానాలు కూడా ప్రయాణం చేయడం నిషేధం అని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు అక్టోబర్ 24 వరకూ అమల్లో ఉంటాయి. ఇప్పటికే ఈ డెడ్ లైన్ ను చాలాసార్లు పొడిగిస్తూ వచ్చింది కేంద్ర ప్రభుత్వం. పహల్గాం ఎటాక్ తర్వాత ఏప్రిల్ 30 నుంచి ఈ నిర్ణయం తీసుకున్నారు. అటు పాకిస్థాన్ కూడా భారత విమానయాన సంస్థలపై నిషేధం విధించింది. అయితే భారత్ తీసుకున్న నిర్ణయంతో పాకిస్థాన్ కు ఆర్థికంగా పెద్ద దెబ్బగా భావించవచ్చు. ఇక జమ్మూకాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గామ్ లో ఏప్రిల్ 22 న టెర్రరిస్టులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటన వెనకున్నట్లు తేలింది. దాంతో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులను ఏరివేసింది. ధ్వంసమైన ఉగ్రస్థావరాల్లో ముజఫరాబాద్ లోని సవాయ్ నాలా క్యాంప్, ముజఫరాబాద్ లోని సిడ్నా బిలాల్ క్యాంప్, కోట్లీలోని గుల్ పూర్ క్యాంప్, భీంబర్ లోని బర్నాలా క్యాంప్, కోట్లీలోని అబ్బాస్ క్యాంప్, సియాల్ కోట్ లోని సర్జాల్ క్యాంప్, సియాల్ కోట్ లోని మెహమూనా జోయా క్యాంప్, మురిడ్ కే లోని మార్కాజ్ టైబా క్యాంప్, బహావల్ పూర్ లోని మార్కజ్ సుభానల్లా క్యాంప్.. ఉన్నాయి. వీటిని భారత్ పూర్తిగా ధ్వంసం చేసింది.

## 'ఆయుధాలు వదిలేస్తాం' 'పోరాటం కొనసాగించే తీరుతాం'
## : మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు

మొదటి పేజి తరువాయి

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ కేశవరావుతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, గణేశ్?లు ఎన్?కౌంటర్లలో మరణించిన విషయం తెలిసిందే. ఇలా వరుస మరణాలతో పార్టీ కంద్ర కమిటీలో తెలుగు సభ్యుల సంఖ్య ఆరుకు పడిపోయింది. పైగా వందల సంఖ్యలో మావోయిస్టులు ఎన్?కౌంటర్లలో మరణించడంతో వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాల డిమాండ్ : ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన ఎన్?కౌంటర్?లో కేంద్ర కమిటీ సభ్యులైన కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మృతి చెందారు. ఈ సంవత్సరంలో ఇదివరకే 248 మంది మావోయిస్టులు వివిధ ఎన్?కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. వరుస ఎన్?కౌంటర్ల కారణంగా మావోయిస్టులతో ప్రభుత్వం చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు పదే పదే కేంద్రాన్ని కోరుతున్నాయి. అయినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందనా కనిపించడంలేదు.

మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలు : మరోపక్క ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో మావోయిసటుల్లోనూ భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో సోను ఎలియాస్ అభయ్ ఎలియాస్ మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ప్రకటన విడుదల చేయగా దాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్? పేరుతో మరో ప్రకటన వచ్చింది. ద్రోహం చేయడం తమ విధానం కాదు : ఈ రెండింటిపై చర్చ జరుగుతుండగానే అభయ్, వికల్ప్ పేరుతో సోమవారం మరో ప్రకటన విడుదలైంది. కేంద్ర కమిటీ సభ్యులైన అభయ్ పేరుతో దేవ్?జీ, వికల్ప్ పేరుతో హిడ్మా ఈ నెల 20న ఈ లేఖ రాశారు. ఆయుధాలను అప్పగించి ప్రజల ప్రయోజనాలకు ద్రోహం చేయడం తమ విధానం కాదని, ప్రజాయుద్ధాన్ని కొనసాగించి తీరుతామని అందులో పేర్కొన్నారు. పోరాటం కొనసాగించే తీరుతాం : ఇటీవల సోను విడుదల చేసిన ప్రకటనను కేంద్ర కమిటీ, దండకారణ్యం ప్రత్యేక జోనల్ కమిటీ, పొలిట్?బ్యూరో తిరస్కరిస్తున్నట్లు తాజా ప్రకటనలో పేర్కొంది. మారిన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పోరాటం కొనసాగించే తీరుతామని, మరణించిన పార్టీ కార్యదర్శి నంబాళ కేశవరావు ఎలియాస్ బసవరాజు శాంతి చర్చల కోసం చేసిన ప్రయత్నంలో భాగమే ఆయుధాల అప్పగింత అని సోను ప్రకటించడం వాస్తవాలను వక్రీకరించడమేనని ఈ ప్రకటనలో వివరించారు. అంతిమ విజయం ప్రజలదే : అయితే ఆయుధాల అప్పగింతకు సంబంధించి సోను విడుదల చేసిన ప్రకటనలోని ప్రతి అంశాన్నీ తాజా ప్రకటనలో ఖండించడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో అభయ్ పేరుతో ప్రకటనలు ఇచ్చే అధికారం సోనుకు లేదన్నారు. అయితే, శాంతి చర్చలకు మాత్రం ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నామని, ఉద్యమంలో వెనుకంజ, ఓటములు తాత్కాలికమేనని, అంతిమ విజయం ప్రజలదే అని ప్రకటనలో పేర్కొన్నారు.

# కుంభమేళాకు వేలకోట్లు ఇచ్చారు.. మేడారం జాతరకు ఎందుకు ఇవ్వరు..?

మొదటి పేజి తరువాయి



పరిగణనలోకి తీసుకునే ఆలయ అభివృద్ధి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని.. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన వారి జన్మ ధన్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగు నీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి నిధుల విడుదలకు సిద్ధంగా ఉన్నామని వారికి స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం అక్కడే జరిగే బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది కేవలం ఒక బాధ్యత కాదు.. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం. ఆనాడు పాలకులు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ఆనాడు ఇక్కడినుంచే నేను పాదయాత్ర మొదలుపెట్టా. ఫిబ్రవరి 6, 2023న ఈ గడ్డపై నుంచి తెలంగాణకు పట్టిన చీడ, పీడను వదిలించేందుకు అడుగులు వేశాం. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఏ సంక్షేమ కార్యక్రమం తీసుకున్నా ఆదివాసీ, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు వేస్తున్నాం. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణంతో సీతక్కకు, నాకు ఈ జన్మ ధన్యమైనట్లే" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసీలను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం. రాతి కట్టడాలు ఎప్పటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయి. అందుకే సమ్మక్క సారలమ్మ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేస్తాం. పగలు, రాత్రి నిర్విరామంగా పనులు చేస్తేనే ఇది సాధ్యమవుతుంది. స్థానికుల భాగస్వామ్యం, సహకారం ఉంటేనే ఇది జరుగుతుంది. సమ్మక్క సారక్క మాలధారణ చేసినట్లుగా భక్తితో పనులను నిర్వహించాలని అధికారులను ఆదేశించా. మహా జాతరకు మళ్లీ వస్తా.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "కుంభమేళాకు వేలకోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు ఎందుకు నిధులు ఇవ్వడంలేదు. జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. మేడారం మహా జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నా" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# సంపాదకీయం

## కులంలో కర్ణాటక రాగం

దేంట్లోనైనా ఒక అంగీకారానికి రావచ్చు కానీ కులాల లెక్కల్లో దాన్ని ఒకపట్టాన సాధించలేం. దేశంలో కులాల లెక్కలు మొదలైన నాటినుంచీ ఈ సమస్య ఉంది. కులాల సంఖ్యను బట్టి పదవులూ, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం కల్పించటం మొదలైన తర్వాత అదింకా ఎక్కువైంది. తమ ప్రాతినిధ్యం ఇంకా పెరగాలని డిమాండు చేసే ప్రతి కులమూ ఏదో ఒక దశలో అధికారిక లెక్కలతో విభేదించి భిన్నగళం వినిపించటం అన్ని చోట్లా జరిగింది. దీనికి భిన్నంగా ప్రాతినిధ్యం లేని కులాలు తమ సంఖ్యాబలాల గురించి అధికార నివేదికలతో విభేదించింది చాలా తక్కువ. ప్రయోజనాలు లేని దగ్గర వివాదాలు అంతగా రాజుకోవు. వాటాలు పెరగాలన్న పట్టుదలలు ఉన్నచోటే లెక్కలకు ప్రాధాన్యం ఏర్పడుతుంది. ఉన్న వాటాలు కోల్పోకూడదనే ఆరాటం ఉన్నచోటే నివేదికలపై అసంతృప్తులు వ్యక్తమవుతాయి. వీటిని సమాధానపరచి ఏకాభిప్రాయాన్ని సాధించటం కత్తిమీద సామే! కులాల లెక్కల ఆధారంగా అధికారంలో వాటాలను మార్చటమే ప్రధాన లక్ష్యంగా ప్రకటించుకున్న కాంగ్రెస్ పార్టీకి అంతా అనుకున్నట్లు సాగుతోందని చెప్పే పరిస్థితి కనపడటం లేదు. తెలంగాణలో కులగణనను చేపట్టి, బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ చట్టాలు చేసి, వాటిని అమల్లోకి తీసుకురావటానికి ఎన్ని వ్యూహాలు అనుసరిస్తున్నా అవసరమైన ఆమోదాలు లభించటం లేదు. పకడ్బందీ కులగణనతో వెనుకబాటుతనాన్ని ఖచ్చితంగా నిరూపించే సమాచారాన్ని సేకరించామనీ, సుప్రీంకోర్టు నుంచి ఎటువంటి అభ్యంతరాలు వచ్చే అవకాశం లేదంటూ పదునుగా ఎన్ని వాదనలు చేస్తున్నా కేంద్రం వాటిని పరిగణనలోకి తీసుకుంటోందన్న సంకేతాలూ రావటం లేదు. తెలంగాణలో పరిస్థితి ఇలా ఉంటే, ఇప్పుడు మరో కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్ణాటకలో కులగణనపై ఆరంభంలోనే వివాదాలు ముసురుకుంటున్నాయి. కోర్టుల్లో కేసులూ పడ్డాయి. తెలంగాణలో లేని విచిత్ర పరిస్థితి కర్ణాటకలో నెలకొంది. సుదీర్ఘకాలంగా రాజకీయ అధికారాన్ని చలాయిస్తున్న రెడ్డి, వెలమ కులాలకు తెలంగాణలో రిజర్వేషన్లు లేవు. కానీ కర్ణాటకలో అలా కాదు. అక్కడ రాజకీయపెత్తనం చలాయిస్తున్న లింగాయత్, వక్కలిగ కులాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నాయి. సొంత పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన కులగణనలోనే తమ జనాభాను తక్కువ చూపించారని ఈ రెండు కులాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయటంతో కొత్తగా సర్వే చేయాల్సిన పరిస్థితి అక్కడ వచ్చింది. మంత్రివర్గం ఆమోదించిన సర్వే నివేదికనే పక్కన పడేయాల్సిన స్థాయిలో ఒత్తిళ్లు రావటం కులాల లెక్కల చుట్టూ ఆవరించిన రాజకీయాలకు నిదర్శనం. ఉన్న వాటాను కోల్పోకూడదనే పట్టుదలే ఈ రాజకీయాల్లో ప్రధానంగా కనపడుతుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2013లో సామాజిక, ఆర్థిక, విద్యా సర్వేను కాంతరాజ్ సారథ్యంలోని బీసీ కమిషన్‌కు (2014లో) అప్పగించారు. ప్రతి ఇంటికీ తిరిగి సమాచారాన్ని నమోదుచేశారు. అప్పటికి కర్ణాటకలో చేసిన సర్వేలన్నిటిలోకి కాంతరాజ్ కమిషన్ చేసినదే సమగ్రమైంది. రిపోర్టు సిద్ధమైనా దాన్ని ఆమోదించటానికీ, అసెంబ్లీలో ప్రవేశపెట్టటానికీ రాజకీయంగా సంసిద్ధత లేకపోవటంతో అది వెలుగులోకి రాకుండానే ఉండిపోయింది. పైగా కమిషన్ సభ్య కార్యదర్శిగా ఉన్న అధికారి దానిపై సంతకం చేయటానికీ నిరాకరించారు. పైనుంచి ఆదేశాల్లేకుండా అది జరిగే అవకాశమే లేదు. ఆ తర్వాత జయప్రకాశ్ హెగ్డే (2020%-%24) నేతృత్వంలోని బీసీ కమిషన్ ఆ నివేదికకు తుదిరూపం ఇచ్చి, సమాచారం మొత్తాన్ని క్రమపద్ధతిలో పెట్టి, పునఃపరిశీలన చేసి ప్రభుత్వానికి సమర్పించింది. 2025 ఏప్రిల్ 11న మంత్రివర్గం దాన్ని ఆమోదించింది. దాంతో విభేదాలు భగ్గుమన్నాయి. లింగాయతులూ, వక్కలిగలూ అటు కాంతరాజ్ కమిషన్ లెక్కల్నీ, ఇటు హెగ్డే కమిషన్ లెక్కల్నీ అంగీకరించేది లేదని స్పష్టంచేశారు. జనాభాలో 17 శాతం ఉంటామని లింగాయతులూ, 15 శాతం ఉంటామని వక్కలిగలూ వాదిస్తూ రెండు నివేదికలూ అశాస్త్రీయమేనని ప్రకటించారు. కాంతరాజ్, హెగ్డే కమిషన్ల నివేదికల్లో కూడా ఈ రెండు కులాల లెక్కల్లో కొంత తేడా ఉంది. లింగాయతులు 13.6%, వక్కలిగలు 12.2% ఉన్నట్లు కాంతరాజ్ కమిషన్ చెబితే, హెగ్డే కమిషన్ వాటిని 10.9%, 10%కు తగ్గించింది. ఆర్థికంగా, విద్యాపరంగా పైమెట్టున ఉన్న కుటుంబాల్లో సంతాన నియంత్రణ ఎక్కువగా ఉండటం సహజం. కానీ దాన్ని అంగీకరించటానికి లింగాయతులూ, వక్కలిగలూ సిద్ధంగా లేరు. జనాభా సంఖ్య తగ్గిందని అంగీకరిస్తే రిజర్వేషన్ల శాతాన్ని కుదించుకోవాలన్న డిమాండూ వస్తుంది. అందుకే కమిషన్ నివేదికనే తప్పులతడకగా విమర్శించారు.

# ట్రంప్ తెచ్చిన తంటా!

ఎవరి అంచనాలకూ అందకుండా ప్రవర్తిస్తూ అయోమయానికి గురిచేయటంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సిద్ధహస్తుడు. ఆర్నెల్లక్రితం రెండోసారి అధికారంలో కొచ్చింది మొదలు తీసుకుంటున్న విపరీత నిర్ణయాల మాదిరే హెచ్1బీ వీసా ఫీజు దాదాపు లక్ష డాలర్లు చేసి ఐటీ, ఫార్మా, సాంకేతిక రంగాల నిపుణుల ఆశలను భగ్నం చేశారు. ఈ వీసా లబ్ధిదారుల్లో అత్యధికులు భారతీయులని తెలిసే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని వేరే చెప్పనవసరం లేదు. ప్రస్తుతం హెచ్1బీ వీసాదారులు 7,30,000 మందిలో దాదాపు 71 శాతం మంది భారతీయులు. ఇప్పటికే మన సరుకులపై సుంకాల మోత మోగించి భిన్నరంగాల కార్మికుల పొట్టగొట్టిన ట్రంప్, ఇప్పుడు ఐటీ, ఫార్మా,సాంకేతిక రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న అత్యంత నైపుణ్యంగల ఇంజనీర్ల ఆశలు అడియాసలు చేశారు. మొదట ఫీజు పెంపుపై చేసిన అస్పష్ట ప్రకటన అమెరికాలోని భారతీయుల్లో తీవ్ర ప్రకంపనలు రేపింది. పండగ కోసం స్వస్థలాలకు చేరుకుంటున్న వేలాదిమంది మార్గమధ్యంలో వెనుదిరిగే ప్రయత్నం చేయగా, అలాంటివారిని మరింత ఇబ్బంది పెట్టాలన్న ఏకైక లక్ష్యంతో ట్రంప్ కనుసన్నల్లో పనిచేసే 'మాగా' ఉద్యమకారులు విమానాల్లో భారీయెత్తున సీట్లు బ్లాక్ చేసి టిక్కెట్ల ధరలు ఆకాశాన్నంటేలా చేశారు. అసలు జరుగుతున్నదేమిటో అర్థంకాక అమెజాన్, మైక్రోసాఫ్ట్ తదితర సంస్థలన్నీ ఆదివారం మధ్యాహ్నం గడువు ముగిసే వేళకు వచ్చితీరాలని సందేశాలు పంపటంతో స్వస్థలాలకొచ్చినవారంతా ఉన్నపాటున బయల్దేరారు. అంతా అయిన తర్వాత ఈ పెంపు కొత్త దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుందంటూ, అది కూడా వార్షిక ఫీజు కాదు... ఒక్కసారి కట్టాల్సిన రుసుమేనంటూ వైట్‌హౌస్ అధికార ప్రతినిధి తీరిగ్గా ప్రకటించారు. పైగా రెండు మూడేళ్లలో వీసాను నవీకరించుకోవాల్సినవారికి కూడా ఇది వర్తించబోదని చెప్పారు. కానీ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఛాంబర్ ఆఫ్ ప్రోగ్రెస్ సంస్థల ప్రతినిధుల ప్రకటనలు గమనిస్తే ఇప్పటికీ దిగ్గజ సంస్థల్లో ఏర్పడిన అయోమయం పోలేదని అర్థమవుతుంది. అసలు ఇప్పుడు చెప్పిన మాటకు ట్రంప్ కట్టుబడి ఉంటారన్న గ్యారెంటీ కూడా లేదు. తీరికూర్చుని నిందలేయటానికి తప్ప వలసదారుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కొచ్చిన నష్టం లేశమాత్రమైనా లేదు. అర్హులైన అమెరికన్ల ఉద్యోగాలు కొల్లగొట్టిందీ లేదు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబితే నిజమవుతుందన్న ఉద్దేశంతోనే ఆ కట్టుకథను మాగా ప్రచారంలో పెట్టింది. ప్రారంభంలో వలసదారులు తక్కువ వేతనానికి చేరినా త్వరలోనే తమ నైపుణ్యంతో, చురుకుదనంతో అక్కడివారితో సమానంగా వేతనం అందుకుంటున్నారు. నిజానికి ఐటీ, ఫార్మా, సాంకేతిక రంగాల మాట అటుంచి చిప్ డిజైన్,క్లౌడ్ కంప్యూటింగ్,



పెనువేగంతో విస్తరిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) తదితర ప్రాజెక్టుల్లో సమర్థంగా పనిచేసే చాలినంతమంది స్థానిక నిపుణులు దొరకటం అక్కడి సంస్థలకు అసాధ్యం. ఏఐలో అమెరికాను చైనా దాటిపోతోందన్న వార్త ఇప్పటికే అక్కడి పరిశ్రమల్ని కలవరపెడుతోంది. దాన్ని మరింత పెంచటం, చివరకు అమెరికా వెనకబాటుకు కారకుడు కావటం మినహా ట్రంప్ సాధించేదేమీవుండదు. వలసదారుల వల్ల అమెరికా పొందిన లబ్ధి అంతా ఇంతా కాదు. ప్రపంచంలో ఎక్కడా లేనంత సంపద పోగు పడటానికి వలసదారులే కారణం. 1990%-%2000 మధ్య నోబెల్ సాధించిన శాస్త్రవేత్తల్లో 26 శాతంమంది వలసదారులు. ఇప్పుడు ప్రముఖ కంపెనీలుగా ఉన్న సంస్థల వృద్ధి వెనక 25 శాతం వలసదారులే ఉన్నారు. తన విపరీత నిర్ణయాలు అనుద్దేశిత పర్యవసానాలకు దారి తీస్తాయన్న ఎరుక ట్రంప్‌కు లేకుండా పోయింది. తాజా పెంపు నిర్ణయాన్ని న్యాయస్థానాలు తప్పుబట్టి తాత్కాలికంగా నిలిపేయవచ్చంటున్నారు. ఆ సంగతెలావున్నా ట్రంప్ సృష్టించిన అనిశ్చితి పర్యవసానంగా స్థానిక కంపెనీలు తమ కార్యక్షేత్రాలను వేరే దేశాలకు తరలిస్తాయి. దాంతోపాటు వృత్తిరంగ నిపుణులు, విద్యార్థులు ఇతర దేశాల వైపు దృష్టి సారిస్తారు. ఇదంతా అమెరికాకే నష్టం. మన ప్రభుత్వం మెరుగైన విధానాలతో ముందు కొస్తే, ఆ ప్రతిభా సామర్థ్యాలకు ఆసరాగా నిలిస్తే ఆ చర్య దేశాభివృద్ధికి దోహదపడుతుంది.

# ప్లాస్టిక్ వ్యర్థం నుంచి పచ్చని రహదారుల దాకా..

మన రహదారులు ఎన్ని కిలోమీటర్లు పెరుగుతున్నాయో, పర్యావరణ సమస్యలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. రోడ్ల నిర్మాణానికి సిమెంట్, బిట్ మెన్, ఇనుము వంటి పదార్థాలు వాడటం వల్ల వాయు కాలుష్యం, కర్బన ఉద్గారాలు ఎక్కువ అవుతున్నాయి. మరోవైపు, రోజూ వాడే ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, గ్లాసులు చెత్త కుప్పల్లో పేరుకుపోతూ భూమిని నాశనం చేస్తున్నాయి. ఈ రెండు సమస్యలకు ఒకే పరిష్కారం ఉంటే ఎంత బాగుంటుందో అనిపించిందా.. ఆ పరిష్కారం ఇదే ప్లాస్టిక్‌తో రహదారులు.



### సీజర్ భార్య అనుమానాలకు అతీతం.. మరి ఎన్నికల సంఘం?

### 30 శాతం ఎక్కువ దృఢత్వం..

మన దేశంలోనే ""గా పేరుగాంచిన ప్రొఫెసర్ వాసుదేవన్ ప్లాస్టిక్ రోడ్ల ఆవిష్కర్త. ఆయన సలహాతో 2002లోనే తమిళనాడులో మొదటి ప్రయోగం జరిగింది. తరువాత కేరళ, ఢిల్లీ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ విధానాన్ని అనుసరించాయి. భారతదేశంలో ఇప్పటివరకు ఒక లక్ష కిలోమీటర్లకు పైగా రహదారులు ప్లాస్టిక్‌తో నిర్మించబడ్డాయి. ప్లాస్టిక్ కలిపిన రహదారులు 30% వరకు ఎక్కువ దృఢంగా ఉంటాయి. వర్షాకాలంలో గుంతలు పడే సమస్య తగ్గుతుంది. అదే సమయంలో, ఒక్క కిలోమీటర్ రహదారి నిర్మించడానికి సుమారు 1 టన్ను ప్లాస్టిక్ వ్యర్థం వినియోగించవచ్చు. అంటే మనకు చెత్తగా కనిపించే ప్లాస్టిక్, రహదారుల బలానికి మూలం అవుతుంది.

### 12 ఏళ్ల పనిచేసినా.. మాకు గుర్తింపు ఉండదా?

### ప్రపంచ దేశాల కొత్త ఆవిష్కరణలు..

భారతదేశం మాత్రమే కాదు, ఇతర దేశాలు కూడా ఇదే దారిలో నడుస్తున్నాయి. నెదర్లాండ్స్‌లో " ప్రాజెక్ట్ కింద పూర్తిగా రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ తో రహదారులు నిర్మించారు. ఈ రహదారులు 80% వరకు తక్కువ కార్బన్ ఉద్గారాలు కలిగిస్తాయి. ఆస్ట్రేలియాలో ఒక హైవే నిర్మాణానికి పది లక్షల ప్లాస్టిక్ బ్యాగులు, 50 లక్షల గ్లాస్ బాటిళ్లు వాడారు. అమెరికా, కెనడాలో పాత రబ్బరు టైర్లు, నిర్మాణ వ్యర్థాలతో కొత్త రహదారులు వేసి, పర్యావరణాన్ని కాపాడుతున్నారు. ఈ ఉదాహరణలు మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. చెత్త అనేది భూమికి భారమవ్వకూడదు, అది మన భవిష్యత్తుకి బలమవ్వాలి.

### మనసును తడిమే మన కథలు

### మనం చేయగల మార్పులు..

మన పట్టణాల్లో, గ్రామాల్లో ఇలాంటి పర్యావరణానుకూల రోడ్లు నిర్మించాలంటే కొన్ని చిన్న మార్పులు చాలవు. మున్సిపాలిటీలు సేకరించే ప్లాస్టిక్ వ్యర్థాన్ని ప్రత్యేకంగా రీసైక్లింగ్ యూనిట్‌లకి పంపాలి. కొత్త రహదారి టెండర్లలో ప్లాస్టిక్ మిశ్రమాన్ని వాడటం తప్పనిసరి చేయాలి. విద్యార్థులు, యువత వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే సమాజం త్వరగా మారుతుంది. దీర్ఘకాలంలో సోలార్ రోడ్లు, కూల్ పేవ్‌మెంట్స్ వంటి సాంకేతికతలపై కూడా మనం దృష్టి పెట్టాలి.

### పాఠకుల గుండెలను తడిపిన నవల..

### భవిష్యత్ తరాలకు ఇచ్చే బహుమతి..

భారతదేశంలో ఇప్పటివరకు ఒక లక్ష కిలోమీటర్లకు పైగా రహదారులు ప్లాస్టిక్‌తో నిర్మించబడ్డాయి. రోడ్డు అనేది కేవలం ప్రయాణానికి కాదు, భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే ఒక బహుమతి. ప్లాస్టిక్ వల్ల పర్యావరణం నాశనం అవుతుందని భయపడటం కంటే, దానిని సరైన పద్ధతిలో ఉపయోగించి పచ్చని అడుగులు వేయడం మన బాధ్యత. రేపటి తరాలు మనను గుర్తుంచుకోవాలంటే, మన అడుగులు పచ్చదనం వైపు ఉండాలి.

# సింగరేణి బోనస్‌కు కాంగ్రెస్ కోత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని సింగరేణి కార్మికుల విషయంలోమరోసారి రుజువైంది. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు ఆయన తీపి కబురుకు బదులు చేదు కబురు చెప్పారు. గతేడాది వలె ఈ ఏడాది కూడా బోగస్ బోనస్‌తో కార్మికుల పొట్ట కొట్టారు. సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలపై కార్మికులకు వాటా చెల్లించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా సంస్థ అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులను పక్కన పెట్టి నామమాత్రపు లాభాలను చూపించి కార్మికులను మోసం చేసింది. గత ఆర్థిక సంవత్సరం సింగరేణి కార్మికుల కష్టంతో రూ.6,394 కోట్లు లాభాలు సాధిస్తే అందులో రూ.4,034 కోట్లు సంస్థ అభివృద్ధి కోసం పక్కన పెట్టడం కార్మికులను మోసం చేయడమే. రూ.2,360 కోట్లు లాభాలుగా పేర్కొంటూ అందులో 34 శాతం వాటా ఇస్తున్నట్టు పేర్కొనడం కార్మికులను దగా చేయడమే. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ రూ.4,701 కోట్లు లాభాలు ఆర్జిస్తే అందులో సంస్థ అభివృద్ధి కోసమని రూ.2,289 కోట్లు పక్కనపెట్టి రూ.2,412 కోట్లు మాత్రమే లాభాలపై 33 శాతం వాటాగా చెల్లించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నకాలంలో ఏనాడూ 'సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం' అని ఎలాంటి నిధులను పక్కన పెట్టలేదు. సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలపై మాత్రమే వాటాను చెల్లించింది. ఈ మోసంపై కార్మికులు ఆగ్రహంతో ఉన్నారు. ఇంతకీ సంస్థ అభివృద్ధి కోసం గత ఏడాది పక్కన పెట్టిన రూ. 2,289 కోట్లతో సంస్థ అభివృద్ధికి ఏం చేశారో కార్మికులకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. అంతేకాదు, గత రెండేండ్లలో సంస్థ అభివృద్ధి కోసం పక్కనపెట్టిన మొత్తం రూ.6,323 కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇలా 51 మంది రాజకీయ నాయకుల మధ్య కార్మికులకు ఏటా ఆనవాయితీగా చెల్లించే లాభాల బోనస్ ప్రకటన చేయడం చూస్తుంటే సింగరేణిలో కాంగ్రెస్ రాజకీయ నాయకుల జోక్యం ఎంతమేర ఉన్నదో అర్థమవుతున్నది. దాదాపుగా రెండేండ్ల తర్వాత తొలిసారి సింగరేణి కార్మికులపై ప్రెస్‌మీట్ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ కార్మికుల సొంత ఇంటి కల, 9 నెలలుగా ఆగిపోయిన మెడికల్ బోర్డు, ఇన్‌కంట్యాక్స్ మినహాయింపులు, మారుపేర్ల సమస్య, మెడికల్ బోర్డులో పారదర్శకత, ఉద్యోగాల నుంచి తొలగించబడిన కార్మికులను తిరిగి చేర్చుకోవడం, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, తాజా బదిలీ విధానం రద్దు, పదోన్నతులు, కేడర్ స్కీంలు, గని ప్రమాద బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు, జూనియర్ ఆపరేటర్ల ప్రమోషన్ల వంటి అనేక సమస్యల్లో ఒక్కదానిపైనా మాట్లాడకపోవడం ఆయనకు సింగరేణి కార్మికుల సమస్యలపై ఉన్న అవగాహనారాహిత్యాన్ని తెలియజేస్తున్నది. నేల తల్లి గర్భంలో ప్రకృతికి విరుద్ధంగా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న అండర్‌గ్రౌండ్ కార్మికుల అలవెన్స్ 12 శాతం మీద సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తే అందులో పదివేలకు మాత్రమే ఇన్‌కమ్‌టాక్స్ మినహాయింపు ఇవ్వడం అత్యంత బాధాకరం. సింగరేణి క్వార్టర్ కలిగిన కార్మికుడి జీతం పైన పెర్క్ టాక్స్‌ను కోల్ ఇండియాలో అమలుచేస్తున్న విధంగా సింగరేణిలో కూడా యాజమాన్యమే చెల్లించాలని కార్మికులు ఏండ్లుగా కోరుతున్నా కేంద్రం పెడచెవిన



పెట్టింది. సింగరేణిని ప్రైవేటీకరిస్తే వచ్చే పరిణామాలు చాలా దారుణంగా ఉంటాయి. ప్రైవేట్ కంపెనీలకు బొగ్గు అమ్మకాల్లో పోటీ పెరుగుతుంది. ప్రైవేట్ మాఫియా కార్మికులను శ్రమ దోపిడి చేస్తారు. కార్మికుల రక్షణకు, పర్యావరణానికి ప్రైవేట్ మాఫియా ప్రాధాన్యం ఇవ్వవు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా పాటించరు. కొత్త గనులు రావు. వారసత్వపు ఉద్యోగాలుండవు. గనులు మూతపడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. కార్మికులకు న్యాయంగా అందవలసిన హక్కులు, బోనస్‌లు, అలవెన్స్‌లకు గండి కొడతారు. దేశ సంపద ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తే వారు మాత్రమే అభివృద్ధి చెందుతారు. దీనివల్ల సామాన్యులకు ఒరిగేదేమీ లేదు. కొద్ది రోజుల్లోనే సింగరేణి సంస్థ కనుమరుగవుతుంది. సింగరేణి కేసీఆర్ మానస పుత్రిక. నాడు నేడు ఏనాడైనా సింగరేణి సంస్థను కాపాడాలన్న, కార్మికులను కడుపున పెట్టుకుని చూసుకోవాలంటే ఒక్క కేసీఆర్‌తో మాత్రమే సాధ్యం. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించింది. అందులో ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాలు, కార్మికుల తల్లిదండ్రులకు కూడా కార్పొరేట్ వైద్యం, 26 వారాల మెటర్నటీ లీవ్, అన్ని మతాల పండుగలకు పెయిడ్ హాలీడే, ఐఐటీ, ఐఐఎంలలో సీటు సంపాదించిన కార్మికుల పిల్లలకు ఫీజు రీ యింబర్స్‌మెంట్, ఇల్లు కట్టుకునే వారికి 10 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం, జీవో 76 ద్వారా సింగరేణి ఏరియాలో నివసించేవారికి పట్టాల పంపిణీ. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచితంగా మంచినీటి సరఫరా, ఉచితంగా ఎలక్ట్రిసిటీ.. సింగరేణి క్వార్టర్లు, డ్యూటీలో చనిపోయిన కార్మికుడికి 20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, రిటైర్మెంట్ వయస్సు 61కి పెంపు సింగరేణి కార్మికుల పిల్లలకు మెడికల్ సీట్లలో 5 శాతం కోటా, రామగుండం మెడికల్ కాలేజీలో 7 సీట్లు సింగరేణి కార్మికుల పిల్లలకే కేటాయించడం, సిమ్స్ అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న దవాఖానలో 50 పడకలు సింగరేణి కార్మికులకు రిజర్వ్. ఇలా అనేక కార్మిక సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. దాదాపుగా రెండేండ్ల కాలంలోనే పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఇప్పుడు కార్మికులకు లాభాల వాటాలో 60శాతానికి పైగా కోత విధిస్తూ తీవ్ర అన్యాయం చేసింది కాంగ్రెస్ సర్కార్. తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో కార్మికుల పక్షాన ఎంతటి పోరాటానికైనా సిద్ధపడుతాం. కార్మికుల పక్షాన పోరాడుతాం.

## పేదవానికి అందని ద్రాక్షలా మెడికల్ విద్య...




కనేకల్ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** 17 మెడికల్ కళాశాలలు 66 సంవత్సరాలు లీజుకి ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి పీ డీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ వైద్య విద్య చదువుకోవడానికి అడ్డుగా ఉన్న 107, 108. జీవోలను రద్దు చేయాలని ఈరోజు కణేకల్ మండలం డా " బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు పీడీ ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లిపిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంలో ఉన్న17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చింది,ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కు దూరం చేసే విధంగా 107, 108 జీవోను తీసుకొచ్చాయని, మా ప్రభుత్వం వైద్య విద్యార్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగలం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలకు సంబంధించి 1800 మెడికల్ సీట్లు రద్దు చేయమని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ లకు లేఖ రాయడం చాలా దుర్మార్గం 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకొని ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాయి ఆ కళాశాలలను 66 సంవత్సరాలు లీజుకు ఇచ్చే విధంగా %ూ%4 విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తిగా దూరం చేయడమే అవుతుంది దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి 107, 108 జీవోలను రద్దు చేయాలి కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి 17 వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబా పకృద్దీన్ నాయకులు శ్రీకాంత్,సురేష్,సతీష్, ఆర్ సురేష్, అనిల్,గంగిరెడ్డి,వీరేష్, చరణ్,నరేష్, చిన్న,రంజిత్, తదితరులు పాల్గొన్నారు,

## ఆత్మకూరులో సిరంగి సౌందరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు



ఆత్మకూర్/**కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** భారతీయ జనతా పార్టీ నాయకుడు, నక్సలైట్ల చేత హతమైన షాహిద్ సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ "సిరంగి సౌందరయ్య త్యాగం మాకు మార్గదర్శకం. ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మర్చిపోలేము. ఆయన చూపిన దారిలోనే మేము నడుస్తామన్నారు. ఈకార్యక్రమంలో సౌందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎదులాపురం శ్రవణ్ కుమార్, గట్టు వేణు, ఇర్సడ్ల సదానందం, వంగాల బుచ్చిరెడ్డి, భయ్యా పైడి, బొల్లెపల్లి రాజు గౌడ్, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వేములపల్లి శ్రీలత, జక్కుల మహేందర్, బూర దశరథం, కొరుకొప్పుల ప్రశాంత్, చెంచు రవి, కుక్కల కుమారస్వామి, భయ్యా శ్రీనివాస్, బూర రామనాథం, టేంకురాల రామారావు, రఘుపతి, సాయి ప్రీతం తదితర బిజెపి నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట సీనియర్ జర్నలిస్ట్ రమేష్ గౌడ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక



ఆత్మకూర్/ **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** వరంగల్: నర్సంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అనంతుల రమేష్ గౌడ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక వరంగల్‌లోని శివనగర్ సాయి ఫంక్షన్ హాల్‌లో జరిగిన 3వ రాష్ట్ర మహాసభల్లో జరిగింది. తనను జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నియమించడంలో తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడిగే బసవ పున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. రాంచందర్, రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్, వరంగల్ ఇంచార్జి ఈ. చంద్రశేఖర్, బి. రాజశేఖర్, జి. రఘు, జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ తదితరులు సహకరించారు. తన ఎన్నికకు కృతజ్ఞతలు తెలిపిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ పదవిలో రెండు సంవత్సరాలు జర్నలిస్టు సోదరుల వెన్నంటిగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని అన్నారు.

## ఆత్మకూరులో చిన్నపిల్లల కోసం మెగా హెల్త్ క్యాంప్




ఆత్మకూర్/: **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:**ఆరు సంవత్సరాల వరకు బాల బాలికలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మంగళవారం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. స్వస్థనారీశక్తి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించారు.క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి హాజరై, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. జబ్బు పడిన పిల్లలకు తక్షణ వైద్య సహాయం అందిస్తున్నామని, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటులో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్సి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల నుంచి వచ్చిన బాల బాలికలకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. పాల్గొన్న వైద్యులు: గైనకాలజిస్ట్ డాక్టర్ అక్షయ బిందు, ఇఎన్ టీ డాక్టర్ శ్రావణ్, పిఎంఓ డాక్టర్ పుష్ప, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, సూపర్వైజర్ ఉమాదేవి, హెల్త్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి తదితరులు.

## పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి కలని శ్రీ కనకదుర్గమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలనిదెందులూరు దాత నాయకులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి కనకదుర్గ అన్నారు. సోమవారం దసరా మహోత్సవాలను గోపన్నపాలెం శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో గ్రామ మాజీ సర్పంచ్ఆలయ కమిటీ కొండేటి హనుమంతు తోట రామకృష్ణ సభ్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలను ప్రారంభించారు. సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు దాసరి కాళీమోహన్ వెంకట మౌనిక దంపతులు అమ్మవారిని అలంకరించారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సామూహిక లలిత సహస్రనామ పారాయణం 11 పర్యాయాలలింగాష్టకం కుంకుమార్చనలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా కమిటీకి పాతికవేల రూపాయలు విరాళాన్ని మాగంటి దంపతులు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు బట్టు హర్ష శర్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు గజమాల జ్ఞాపిక సాలువాతో సత్కరించారు. శ్రీరామ్ వరం దెందులూరు పోతునూరు కొవ్వలి సీతంపేట రామారావు గూడెం చల్ల చింతలపూడి గంగన్నగూడెం గాలాయగూడెం సోమవార పాడు జోగన్నపాలెం గ్రామాల్లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

## జాతీయస్థాయి పోటీ పరీక్షలలో 'పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ '



ప్రియాంక



షర్మిల



నితిన్



హర్షవర్ధన్



సాయి దీప్తి



షకీనా

పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** ఈ ఏడాది 2025 తమ కళాశాల విద్యార్థులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) నిర్వహించిన పీజీ (ఏఐఈఈఏ) పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఐకార్ ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు చెందిన ప్రియాంక అనే విద్యార్థినికి దేశ వ్యాప్తంగా 3వ ర్యాంకు వచ్చిందని, ఈ ఫలితం కళాశాలకు, విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. ఓబీసీ కేటగిరీలో సాయి దీప్తి అనే విద్యార్థినికి 22వ ర్యాంకు, షర్మిల అనే విద్యార్థినికి 42వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో షకీనా అనే విద్యార్థినికి 43వ ర్యాంకు,హర్షవర్ధన్ అనే విద్యార్థికి 81వ ర్యాంకు, ఎస్టి కేటగిరీలో నితిన్ అనే విద్యార్థికి 24వ ర్యాంకు సాధించారని, తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు మరియు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో ఇటువంటి పోటీ పరీక్షల్లో మరింత మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఆరుగురు విద్యార్థులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా గేట్ వంటి పోటీ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. గత సంవత్సరంలో తమ కళాశాలలో బీ.టెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు పూర్తయిన పది మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన జాతీయ విశ్వవిద్యాలయాలలో పీజీ కోర్సు అభ్యసిస్తున్నారు అని తెలిపి, ముగ్గురు విద్యార్థినులు లండన్, అమెరికాలో ఉన్న ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో పీజీ కోర్సు అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణం అంకితభావం గల అధ్యాపకులు తరగతుల బోధన, అత్యాధునిక ప్రయోగశాలలు కళాశాలలో ఉండడం వలన సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో, ఎం.టెక్ ఫుడ్ టెక్నాలజీ (ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్) కోర్సు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ.టెక్ ఫుట్ టెక్నాలజీ కోర్సు అభ్యసించాలనుకుంటున్న ఎం.పీసీ విద్యార్థులు ఫార్మర్స్ కోటా లో దరఖాస్తు చేయాలనుకునేవారు దరఖాస్తులు ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని, అప్లికేషన్ లో సంబంధిత వివరాలు పూరించి 30 సెప్టెంబర్ తేదీ లోపల ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పంపాలని తెలిపారు. పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీ.టెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు అడ్మిషన్ల వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు.

## దేవీ నవరాత్రుల సందర్భంగా మీనాక్షి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** పులివెందుల పట్టణ పరిధిలో సోమవారం ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా రెండవ రోజు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి అమ్మవారు మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే విశేష పూజలు అనంతరం సాయంకాల సమయాన మీనాక్షి దేవి అలంకారంలో దేదీప్యమానంగా కన్నుల పండుగ అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు వాసవి మాత నామస్మరణతో పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

## వెంకన్నకు ఇత్తడి రతనాల కిరీటం వితరణ



సింహాద్రిపురం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** సింహాద్రిపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహానికి ఇత్తడి రతనాల కిరీటాన్ని సోమల చంద్రశేఖర్ రెడ్డి ఎరువులు అంగిడి శేఖర్ మరియు కుటుంబసభ్యులు వెంకట ప్రసాద్ రెడ్డి,శ్రీ నాథ రెడ్డి ఆలయ ప్రధాన నిర్వాహకుల చేతికి అందజేయడం జరిగింది. పై కార్యక్రమాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉభయ దారులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని మంగళవారం వెంకన్న స్వామికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఇత్తడి వెతనాల కిరీటం వితరణ దాతలకు విశేష పూజలు నిర్వహించి స్వామివారు దీవెనలు అందించారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు మహేశ్వరరెడ్డి,జయరామిరెడ్డి,హుస్సేన్పీరా తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తోటి మహిళా ప్రజా ప్రతినిధులతో శాసనసభ ప్రాంగణంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి







విజయవాడ, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తోటి మహిళా ప్రజా ప్రతినిధులతో శాసనసభ ప్రాంగణంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## జిల్లా నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలసి శ్యాలువ తో సన్మానించిన

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు



అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలసి శ్యాలువ తో సన్మానించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు అదే విధంగా దళిత సంఘాల నాయకులు కే పి నారాయణస్వామి చిన్న పెద్దన్న చిరోళ్ళ రామంజి ఓబులేసు రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసిన అధికారులు, నాయకులు

నీళ్ల, డ్రైనేజీలు, రోడ్ల, కరెంటు వసతులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు, చోద్యం చూస్తున్న అధికారులు, నాయకులు







అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** మహారాజశ్రీ గౌ॥ జిల్లా కలెక్టరు మేజిస్ట్రేట్ వారి దివ్యసముఖమునకు అనంతపురము ఉమ్మడి జిల్లా వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కె. బాబజాన్ వ్రాసుకున్న విన్నపము, అనంతపురము సమీపములోని 10 కిలోమీటర్ల దూరంలో కురుగుంట పంచాయితీలోని వైయస్ఆర్ కాలనీ, చిన్నంపల్లి గ్రామ పంచాయితీలోని అన్నాఫెర్రర్ కాలనీలు ఎలాంటి సౌకర్యాలు లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు కాలనీల జనాభా దాదాపు 7000 మంది ఉన్నారు. కాలనీలలో రోడ్లుగాని, డ్రైనేజీ సౌకర్యం కాని, విద్య, వైద్య సౌకర్యాలు కాని లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాలనీలు ఏర్పడి 18 సంవత్సరాలకు పైబడిన కనీసము రోడ్డు సౌకర్యం లేదంటే ఆ ప్రజలు ఏమి పాపం చేసుకున్నారో అర్థం కావడంలేదు. ఒక కాలనీ నుండి మరొక కాలనీకి వెళ్లడానికి ఒక వంక అడ్డంగా ఉన్నది. భారీ వర్షాలు కురిస్తే ఈ కాలనీవారు బయటకు రావడానికే అనుకూలం లేక ఇళ్ళలోనే వంక ఆగేదాకా నిలిచిపోవాల్సిన పరిస్థితి వుంది. ఈ రెండు కాలనీల విద్యార్థులు దాదాపు 150 మంది 10కిలోమీటర్ల దూరంలోని అనంతపురము ప్రవేటు పాఠశాలలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రవేటు పాఠశాలల్లో ఫీజులు కట్టలేక తమ పిల్లలను చదివించుకోలేక అనేకమంది పిల్లలను ఇంటివద్దనే ఉంచుకున్నారు. ఇక అనారోగ్యపాలైన వారు కనీసం వైద్య సౌకర్యాలు లేక రాత్రిపూట 10కిలోమీటర్లలోని అనంతపురమునకు వెళ్లలేక ఎన్ని అవస్థలు పడుతున్నారు ఒక్కసారి తమరు ఈ కాలనీలను సందర్శిస్తే పూర్తిగా అర్థమవుతుంది. 18 సంవత్సరాలుగా ఎదుగు బొదుగులేని ఈ కాలనీల్లో వర్షం వచ్చిందంటే వీధుల్లో తిరగడానికి వీలులేని పరిస్థితి. వీధుల్లో రోడ్లు లేవు, డ్రైనేజీ లేదు, త్రాగునీటి సౌకర్యంలేదు. ఎలాంటి సౌకర్యాలు లేకపోయిన బిక్కుబిక్కుమంటూ జీవితం వెళ్లబుచ్చుతున్నారు. ఈ కాలనీల్లో సత్యసాయి నీరు మూడు కొళాయిలు మాత్రమే వున్నాయి. 7000 జనాభాకు 3 కొళాయిలు సరిపోతాయా? ఎవరుకాని ఆ కొళాయిల వద్దకు వెళ్లలేని పరిస్థితి. ఇటీవల శాసనసభ్యులు కళ్యాణదుర్గం మెయిన్ రోడ్డు నుంచి కాలనీ వరకు సిమెంటు రోడ్డు మాత్రమే వేశారు. కాలనీ మొత్తం రోడ్లు లేక డ్రైనేజీలేక వర్షం వచ్చిందంటే వర్షపు నీరు మొత్తం ఇళ్ళలోనికి రావాల్సిందే. జిల్లా కలెక్టరు వారు పరిశీలించి ఈ కాలనీలను సందర్శించి ప్రజలకు సౌకర్యాలు కలిపిస్తారని ఆశిస్తూ.

## స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ,దేశం ఆరోగ్యంగా ఉంటుంది




అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** సెప్టెంబర్ 17వ తేదీ నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుంది అందులో భాగంగా అనంతపురం నగరంలో అశోక్ నగర్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్ అధ్యక్షతన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2025 వరకు సచివాలయం వారీగా వైద్య శిబిరాలు నిర్వహించబడును. మహిళలందరూ ఈ వైద్య శిబిరంలో సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవలసినదిగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చినటువంటి వారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని సామాన్యుల కష్టాలు వారు చిన్న వయసులో చూశారు కాబట్టి



ఈరోజు దేశంలో ఉన్నటువంటి మాతృమూర్తులు అందరూ కూడా ఆరోగ్యంగా ఉండి నట్లయితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కుటుంబం ఆరోగ్యంగా ఉంటే దేశం కూడా ఆరోగ్యంగా ఉంటుందని వారు సూచన మేరకు దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది పైగా మాతృమూర్తులకు అన్ని స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించాలని భారత ప్రభుత్వం లక్ష్యాన్ని తీసుకున్నారని ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ శిబిరమునందు అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్ కోసం మహిళలకు స్క్రీనింగ్, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, గర్భిణీ స్త్రీలకు మధుమేహము, హైపర్ టెన్షన్, రక్తహీనత పరీక్షలు చేయడ మైనది, అవసరమైన వారికి మందులు మాత్రలు ఇవ్వడమైనది అలాగే ప్రమాదకరమైన స్థాయి వారిని గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడ మైనది అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి క్యాన్సర్ నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సీనియర్ నాయకులు కుల్లాయప్ప, చక్రధర్ యాదవ్, మాగిశెట్టి చంద్రశేఖర్, రవికుమార్, వీరనారాయణ, కాటమయ్య,సాయి వివేక్, యువరాజ్, మాజీ రాష్ట్ర కార్యకర్త సభ్యురాలు దేవి రెడ్డి లక్ష్మీదేవి, నేషనల్ కౌన్సిల్ నెంబర్ రత్నయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు, మారుతి గోవింద ప్రసాద్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ భీమశేఖర్, ఆనంద్, శివ, నాగరాజు, తేజేశ్వర్ రెడ్డి, రాజశేఖర్,గోవర్ధన్,రాజేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కదిలించే వార్త తెలుగు దినపత్రిక
బుధవారం- 24 - సెప్టెంబర్- 2025

## "బ్రాహ్మణపల్లి లోమా లే గంగమ్మ కు విశేష పూజలు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో "మా లే గంగమ్మ ". దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన, గాయత్రీ దేవి నామస్మరణ, తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారిని శ్రీ గాయత్రిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు తిలకించేందుకు భక్తులకు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకోవడం జరిగిందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి దీవెనలతో బాగుండాలి...

### డాక్టర్. కుంచం వెంకటసుబ్బారెడ్డి



కడపక**దిలించే వార్త/ సెప్టెంబర్ 23:** హిందువులు పవిత్రంగా ఉండాలని త్రిపురాంతకం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి దీవెనలతో ప్రజలందరూ బాగుండాలని కృషి మిత్ర సేవ రత్న కళాబంధు ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత, దక్షిణ టీవీ ఛానల్ చైర్మన్, రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు డాక్టర్ కుంచెం వెంకటసుబ్బారెడ్డి కోరారు. మంగళవారం బెంగళూరులో త్రిపురాంతకం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి ని దర్శించుకుని స్వాముల వారి ఆశీర్వాదం పొందుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ రాష్ట్రం పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ అత్యంత వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనైనా రాయలసీమ ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పాటు సీమ ప్రజలకు సుభిక్షంగా బాల త్రిపుర సుందరీ దేవిని వేడుకున్నారు.

## దసరపండుగా సంధర్భంగా డిఎ లు ప్రకటించండి.



కడపక**దిలించే వార్త/ సెప్టెంబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న నాలుగు విడతల డిఎ కరవు భత్యాన్ని 3 సంవత్సరాల సరెండర్ లీవ్ ఇంకాష్మెంట్ బకాయిలు,11 వ పిఆర్సి బకాయిలు, 12 వ పి ఆర్ సి కమిషన్ ను ఏర్పాటు చేసి 30 పర్సెంట్ ఐ ఆర్ ప్రకటించాలని ఏపీ నాన్ గెజిటెడ్ గజిటెడ్ అధికారుల సంఘం కడప తాలూకా అధ్యక్షులు కంభం చిన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల అసంతృప్తి నీ తొలగించి అప్పుల బాధ నుండి దసరా పండుగ సందర్భంగా డిఎ లు ఇచ్చి విముక్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను కోరుచున్నామన్నారు.

## ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆంధ్రప్రదేశ్ (ఏపీఓఎస్ఎస్ ) గుంటూరు ఆదేశాల మేరకు ఓపెన్ ఇంటర్ అపరాధ రుసుముతో గడువు పెంచడం జరిగినదని, ఒకే సంవత్సరంలో రెండు సంవత్సరాల కోర్సు పూర్తి అవుతుంది. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ చెప్పలి రాజారావు ఒక ప్రకటనలో తెలపడం అయినది. కళాశాలలో ను గ్రూపుల వివరములు,సీఈసీ, హెచ్ఈసి, ఎంపీసీ, బైపీసీ తెలుగు మీడియం అండ్ ఇంగ్లీష్ మీడియం, కోర్సులు ఉన్నవి ఈ కోర్సులో చేరదర్శన విద్యార్థిని విద్యార్థులు, ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ కావున ప్రభుత్వ జూనియర్ బాలురు కళాశాల రిమ్స్ రోడ్డు నందు అడ్మిషన్ల కొరకు వచ్చేవారు 16 సంవత్సరాలు పూర్తి గా నిండి ఉండవలెను, కావలసిన సర్టిఫికెట్స్ పదవ తరగతి మార్కుల జాబితా ఆధార కార్డు,బ్యాంకు పాసు బుక్కు, క్యాస్ట్ సర్టిఫికెట్ ఫోటో సైజ్ ఫోటో తీసుకొని అడ్మిషన్లు పొందవచ్చును. అడ్మిషన్లు కావలసినవారు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల రిమ్స్ రోడ్ కడప, మిగతా వివరములకు 9182099672 ఈ నెంబర్ను సంప్రదించవలెను.

## పరిమళించిన మానవత్వం %-% సాయి ట్రస్ట్ఆధ్వర్యంలో బ్రాహ్మణ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు








అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** ఆధునిక యుగంలో మనవ సంబందలన్ని మనీ సంబందలుగా మారుతున్న ఈ రోజుల్లో సాయి ట్రస్ట్ ఉండగా ఎవరు కూడా అనాథ గా చనిపోకుడదని ఆలోచనతో ఎంతో మంది అనాథలను వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారికి చివరి వారకు తోడుగా వుంటూ మరణనతరం అన్ని తామై అంతిమ సంస్కారాలు పూర్తి చేస్తూ మానవత్వం మిగిలిందని నిరూపిస్తున్నారు. అనంతపురం పట్టణంలో మూడో రోడ్లు నివసిస్తున్న శ్రీదేవి(56)సంవత్సరాల బ్రాహ్మణ వృద్ధురాలు నిన్న రాత్రి నిద్రలో మరణించగా స్థానిక తెలుగుదేశం నాయకులు నరేంద్ర చౌదరి సాయి ట్రస్ట్ కు సమాచారం అందించగా అక్కడికి చేరుకొని కొన్నారు. స్థానికులుఇచ్చిన సమాచారం మేరకు భర్త,ఒక్క కుమారుడు చని పోవడంతో ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ నిన్న నిద్రలోనే మరణించింది తెలిపినారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ వారు పంచనామా నిర్వహించి సహజ మరణమని నిర్ధారించి సీఐ శాంతి లాల్ ఆదేశాల మేరకు సాయి ట్రస్ట్ వారు ఐదవ రోడ్ లోని హిందూ దహన వాటిక అంతిమ సంస్కారాలు బ్రాహ్మణ సంప్రదాయం ప్రకారము మురళి స్వామి పరివేక్షణలో నిర్వహించారు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ మహాలయ పక్షాలలో రామ్ నగర్ లో శ్యామలమ్మ అనే మహిళకు అంతిమ సంస్కారాలు నిర్వహించమని దసరా నవరాత్రులు మొదటి రోజు ఇటువంటి సేవా భాగ్యం అమ్మవారి కల్పించాలని హిందూ దహన వాటిక అధ్యక్షులు రామ సుబ్రహ్మణ్యం ఉచితంగా అంతిమ సంస్కారాలు నిర్వహించటకు అవకాశం కల్పించాలని ఇప్పటివరకు 1793 మందికి అంతిమ సంస్కారాలు నిర్వహించమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సాయి సంస్థ అధ్యక్షుడు విజయసాయి కుమార్, సభ్యులు రాఘవ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిశాలలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేటక**దిలించే వార్త/ సెప్టెంబర్ 23:** రాష్ట్ర అసెంబ్లీలో మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రివర్యులు పాజిబిలిటీ ఉందో లేదో అన్నది పరిశీలిస్తామని అన్నారని దీనిపై ఈ సభకుమంత్రికివిన్నవించుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాలుగోసారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ మధ్యనే సభను కూడా నిర్వహించుకున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఒక పారిశ్రామికవేత్త, ఒక వ్యవసాయదారుడు, ఒక సర్వీస్ మాన్ ఉండాలనుకున్నారో ఆ ఆలోచనకు అనుగుణంగా మా ప్రాంత జగ్గంపేట నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉన్న ప్రాంతం జాతీయ రహదారికి 12 కిలోమీటర్ల దూరంలో, కాకినాడ పోర్ట్ కి 50 కిలోమీటర్ల దూరంలో, విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామం లో గల 525 ఎకరాలు స్థలాన్ని ఇండస్ట్రియల్ పార్కుకి కేటాయించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ముఖ్యంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో 42 పెంకు పరిశ్రమలు ఉండేవని వాటి ద్వారా 4,000 మంది పైబడి ప్రత్యక్షంగాను 1500 మందికి పైబడి పరోక్షంగాను జీవనోపాధి పొందే వారిని మారుతున్న కాలానికి అనుగుణంగా స్లాబ్ సిస్టం రావడంతో పెంకు పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. వ్యవసాయ ఆధార ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గంలో ఇప్పుడు దేవి ఫిషర్స్ రొయ్యల ఫ్యాక్టరీ తప్ప మరొక పరిశ్రమ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ నికి ఒక ఇండస్ట్రియల్ పార్కు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ మీలో భాగంగా 525 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్క్ కేటాయించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని దీనికి మంత్రి వర్యులు పాజిబిలిటీఇచ్చి ఆమోదించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో అన్నారు.

## ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలను విమర్శించడం సరికాదు.

కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస గురించి ఒక్క మాట మాట్లాడినా ఉ పేక్షించమని, కార్పొరేటర్లు మండిపడ్డారు మంగళవారం వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, కే. సూర్యనారాయణ, జఫ్రుల్ల, నాయకులు సుదర్శన్ రెడ్డి, అంద్లూరి బాలకృష్ణారెడ్డి, చల్లా రాజశేఖర్, రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ డివిజన్ నాయకుడి స్థాయి కూడా కానీ కృష్ణారెడ్డి, కి విశ్వాసం కూడా మరిచిపోయి ఎమ్మెల్యే మాధవి రెడ్డి. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చిల్లర గ్యాంగ్ ను వెంటబెట్టుకుని వారిపై అవాకులు చవాకులు పేలడం సిగ్గుచేటన్నారు. కడప నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల రక్తం తాగి, చిన్న పనులకు కూడా వారి దగ్గర నుంచి కమిషన్లు దండుకున్న ఘనత కృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో అత్యంత ఎక్కువ లబ్ది పొందిన కృష్ణారెడ్డి టిడిపిలో చేరిన వైసీపీ కార్పొరేటర్లను తరిమి కొడతామని హెచ్చరించడం శోచనీయమన్నారు. తా మంతా బ్యాగులు తీసుకొని రెడీగా ఉన్నామని, ఎక్కడికి రమ్మంటారో చెబితే అక్కడికే వస్తామని సవాల్ విసిరారు. కడప నగర అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే మాధవరెడ్డి, పై నమ్మకంతో పార్టీలో చేరామని ఎటువంటి కాంట్రాక్టు పనులు, పదవులు ఆశించి చేరలేదన్నారు. కృష్ణారెడ్డి అంత అవినీతిపరుడు



మరొకరు లేరని, సొంత బావ ఆస్తి ని కూడా ఆన్లైన్లో చేసుకుని కబ్జా చేశారన్నారు. ప్రకాష్ నగర్ లో 25 సెంట్లు, దేవుని కడుపులో 15 సెంట్లు, చౌక దుకాణపు డీలర్ల దగ్గర దందా చేసి లక్షలు సంపాదించుకున్నారని ఆరోపించారు. పుట్లంపల్లి, దేవుని కడప చెరువులలో అక్రమంగా మట్టి తరలించి దందా సాగించారన్నారు. పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు చేసి తెలుగుదేశం కార్యకర్తల నుంచి కూడా డబ్బులు తీసుకున్నార న్నారు. 2014 నుంచి 18 వరకు చేసిన నీరు మీరు చెట్టు పథకంలో ఇప్పుడు కూడా బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎగ్జిబిషన్ టెండర్ లో కూడా బినామీ టెండర్ వేసి డబ్బులు దోచుకున్నారన్నారు. సీనియర్ లీడర్ అంటూ ప్రచారం చేసుకుంటున్న ఆయన వెనుక కనీసం పట్టుమని పదిమంది కూడా లేరని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల దగ్గర అత్యంత లబ్ధి పొందిన ఆయన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి మాట్లాడితే బాగుంటుందన్నారు. కృష్ణారెడ్డి అవినీతి అక్రమాలను చూసే పార్టీలో దూరం పెట్టారన్నారు. త్వరలో కృష్ణారెడ్డి ముక్కు నేలకు రాసే రోజులు దగ్గరపడ్డాయని వివరించారు.

## ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు ఉరితాడే శరణమా?

**ప్రభుత్వం నిర్లక్ష్యం %-% ప్రైవేట్ కళాశాలలలో**
**విద్యార్థుల ప్రాణాలు బలి!**
**అధిక ఫీజులు, మానసిక ఒత్తిడులు, నిర్లక్ష్యపు పాలన %-%**
**ఇవే ప్రైవేట్ విద్యా వ్యవస్థ ఇచ్చే "శరణం"**
**యస్ ఆర్ ఐ టి కళాశాల విద్యార్థి మరణంపై నిగ్గు తేల్చాలి!**
**విద్యార్థి సంఘాలు(ఆధ్వర్యంలో అనంతపురము నందు**
**అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**




అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** ఈరోజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యస్ ఆర్ ఐ టి కళాశాల విద్యార్థి మరణంపై నిగ్గు తేల్చాలి! అని నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఆర్ఐటి కళాశాలలో విద్యార్థిని మరణించి ఇన్ని రోజులు అవుతున్న ప్రభుత్వం ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు ఒక పక్క విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కోటున్న ఇప్పటికీ ప్రభుత్వం కనీసం విద్యార్థి మరణపై కారణాలు చెప్పడం లేదని ప్రభుత్వన్నీ తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలపడం జరిగింది. యస్ ఆర్ ఐ టి కళాశాలలో చోటు చేసుకున్న విద్యార్థి మరణం ఒక్క వ్యక్తిగత దురదృష్టం కాదు. ఇది ప్రైవేట్ విద్యా వ్యవస్థలో నెలకొన్న దోపిడీ, నిర్లక్ష్యం, అణచివేతలకు నిదర్శనం. విద్యార్థులు విద్యను పొందడానికి కళాశాలల్లో అడుగుపెడితే, ఆ ప్రదేశం జ్ఞానం ఇచ్చే ఆలయం కావాలి గానీ, ప్రాణాలను బలి తీసుకునే ఉరితాడుగా మారకూడదు. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రైవేట్ కళాశాలల దోపిడీతో ఇవాళ అదే వాస్తవం అవుతోంది. ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు, దోపిడీ విధానాలు, మానసిక ఒత్తిళ్లతో విద్యార్థుల జీవితాలను దారుణంగా ప్రభావితం చేస్తున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్యం, మానవీయ విలువల లోపం, విద్యార్థుల సమస్యల పట్ల అసంవేదన వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ ప్రశ్న ఏదంటే %-% ఈ పరిస్థితికి అసలు బాధ్యుడు ఎవరు? ఇలాంటి ఘటనలపై మౌనం వహించడం అంటే విద్యార్థి ప్రాణాలపై రాజీ పడటమే. విద్యార్థుల హక్కులను కాపాడటం, భద్రతను నిర్ధారించడం, మానసిక ఒత్తిడుల నుంచి విముక్తి కలిగే విధంగా విద్యా విధానాన్ని మార్చడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం. విద్యార్థి మరణంపై ప్రభుత్వం ఇప్పటికీ చర్యలు తీసుకోకపోతే, అది విద్యా హంతక పాలన అనే ముద్రను తప్పించుకోలేరు. విద్యార్థుల ప్రాణాలు తేలికైనవికావు. బాధ్యులపై సచ్చిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ దోపిడీని అరికట్టాలి. ఈ కార్యక్రమంలో ఏ ఐ యస్ ఏ జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర , ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి సిద్దు మరియు ఏ ఐ యస్ ఏ నాయకులు ప్రతాప్ , మరియు శివ , తేజ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి మాటగా మేము చెబుతున్నాం

**జిల్లాలో ఆర్డీటీ సేవలు కొనసాగుతాయి**
**మంత్రి లోకేష్ తో భేటీ అనంతరం జిల్లా ఎమ్మెల్యేలు**
**ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్**
**జరుగుతుందని మంత్రి లోకేష్ హామీ**
**ఆర్డీటీ విషయంలో ఆందోళన అవసరం**
**లేదన్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు సునీత, కాలువ**
**వైసీపీ ఆర్డీటీని రాజకీయాలకు**
**వాడుకుంటోందన్న దగ్గుపాటి, ఎంఎస్ రాజు**
**ఆర్డీటీని కాపాడే బాధ్యత మాపై**
**ఉందన్న పల్లె సింధూర, సురేంద్రబాబు**





రాప్తాడు నియోజకవర్గం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా మేము చెబుతున్నామని.. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ను జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా కలిశారు. మంత్రి సవిత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, దగ్గుపాటి ప్రసాద్, సురేంద్ర బాబు, ఎంఎస్ రాజు, గుమ్మనూరు జయరాంలు లోకేష్ తో భేటీ అయ్యారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం వలన తలెత్తుతున్న ఇబ్బందులు గురించి మంత్రి లోకేష్ కు వివరించారు. అలాగే దీనిపై ప్రజల్లో ఆందోళనగా ఉందని.. చాలా మంది రోడ్డెక్కి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు లోకేష్ వెల్లడించారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి సవిత, కాలువ మాట్లాడుతూ ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవన్నారు. ఆ సంస్థ ద్వారా కొన్ని లక్షల మంది బ్రతుకుతున్నారన్నారు. అందుకే ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం కూడా సీరియస్ తీసుకుందన్నారు. ఆర్డీటీ సమస్యపై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటగా మేము మాట ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయాలు చేస్తోందని.. వారు చేస్తున్న ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ప్రజలను కోరారు. వైసీపీ నాయకులు ప్రజల్ని రెచ్చగొడుతూ రోడ్లపై వచ్చేలా చేయాలని చూస్తున్నారన్నారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సేవ్ అనంతపురం సేవ్ ఆర్డీటీ నినాదంతో జిల్లా ఎమ్మెల్యేలు అంతా ఏకతాటిపై ఉన్నామన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించే బాధ్యత కూడా తమ పై ఉందన్నారు. ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ లు ఇప్పటికే కేంద్రం తో సంప్రదింపులు జరుపుతున్నారని.. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన సానుకూలమైన నిర్ణయం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. వైసీపీ నేతలు రాజకీయ ఉనికి కోసం ఆర్డీటీ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు.

## హెచ్ఐవితో జీవిస్తున్న వారందరికీ చికిత్స అందించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** హెచ్ఐవితో జీవిస్తున్న వారందరికీ చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్.ఐ.వి. నియంత్రణ కార్యక్రమాలను పర్యవేక్షించే జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వితో జీవిస్తున్న వారందరికీ హెచ్ఐవి చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి అంచనాల ప్రకారం జిల్లాలో హెచ్ఐవితో జీవిస్తున్న వారిని అందరిని గుర్తించేందుకు ప్రణాళికలు రూపొందించి, గుర్తించిన వారందరినీ ఏ.ఆర్.టి. కేంద్రాలలో నమోదయ్యేలాగా ప్రోత్సహించి వారందరికీ చికిత్స అందించాలన్నారు. హెచ్ఐవి చికిత్స తీసుకోవడం ద్వారా వారిలో హెచ్ఐవి వైరస్ నియంత్రించబడుతుందని, అందువల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి హెచ్ఐవి మందులు వాడేవారు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఏ.ఆర్.టి కేంద్రాలలో మందులు వాడేవారు రకరకాల కారణాలవల్ల ప్రతినెల మందులకు రావటం లేదని, మందులు సక్రమంగా వాడకపోవటం వల్ల వచ్చే ఆరోగ్యపర ఇబ్బందులను వారికి తెలియజేసి మందులకు ఏ.ఆర్.టి కేంద్రాలకు వచ్చేలాగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాజిటివ్ నెట్ వర్క్ ప్రతినిధులు హెచ్ఐవితో జీవిస్తున్న వారిని కలిసి నచ్చజెప్పి ప్రతినెలా మందులు వాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఏయే వయస్సు వారు మరియు ఏయే వర్గాల ప్రజలు హెచ్ఐవి బారిన పడుతున్నారనే విషయాలను విశ్లేషించాలని, అందుకు అనుగుణంగా వ్యాధి నియంత్రణ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, వ్యాధి సోకే అవకాశమున్న హై రిస్క్ గ్రూపు వారినందరినీ గుర్తించి, వారికి కౌన్సిలింగ్ మరియు పరీక్షా సేవలను అందించాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఈ.బి.దేవి మాట్లాడుతూ జిల్లాలో హెచ్.ఐ.వి. నియంత్రణకు వైద్య, ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలను, జిల్లాలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కమిటీ సభ్యులకు వివరించారు. హెచ్.ఐ.వి.



పరీక్షా కేంద్రాలకు వచ్చి పరీక్షలు చేయించుకోలేని వర్గాల కొరకు జిల్లాలో మొబైల్ ఐ.సి.టి.సి. వ్యాన్ ను ఇటీవల ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాల్లో హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స సేవలకు పంపటం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ శివశంకర్ మాట్లాడుతూ కాలేజి యువతకు హెచ్.ఐ.వి. పట్ల ఎక్కువగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ కాలేజి యువతలో అవగాహన కొరకు రెడ్ రిబ్బన్ క్లబ్బులు ఏర్పాటు చేయటం జరుగుతోందని, అలాగే సమగ్ర ఐ.ఈ.సి. కార్యక్రమాల ద్వారా కాలేజి యువతలో అవగాహన కల్పించటం జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజునాయుడు, ఇంచార్జి డిసిహెచ్ఎస్ డా.ఎల్లప్ప, ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.బి.రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, డెమో త్యాగరాజు, యువజన శాఖ అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ విద్యాధికారి బి.శ్రీనివాసులు, అనంత నెట్వర్క్ ప్రతినిధులు, రిడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కిష్టప్ప, వారి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గూగుల్ క్లౌడ్‌తో ఆదిత్య యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం



గండేపల్లి,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్‌తో అవగాహన ఒప్పందం (ఎమ్ ఓ యు) కుదుర్చుకుని, గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్ (ఎలైట్ టయర్) గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని తొలి యూనివర్సిటీ గా ఆదిత్య నిలిచింది అని ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ భాగస్వామ్యంతో ఆదిత్య యూనివర్సిటీ గూగుల్ క్లౌడ్ డిజిటల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది. అని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్లు అకడమిక్ ప్రోగ్రామ్‌లు మరియు అండర్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల్లో భాగం కానుండగా, విద్యార్థులకు ఇండస్ట్రీ-లింక్డ్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు మరియు పరిశోధనా సహకారాలు వంటి అవకాశాలు కల్పించబడతాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో , సౌత్ ఇండియా, గూగుల్ క్లౌడ్,రీజినల్ హెడ్ సిద్దార్థ దల్వాడి,ముఖ్య అతిథిగా, మరియు హెనోటిక్ గ్రూప్,వ్యవస్థాపకుడు %డ% సీఈఓ, బి. మల్లేశం,గౌరవ అతిథిగా పాల్గొన్నారు."విద్యార్థులను ప్రపంచ స్థాయి లో పోటీకి తగినట్లుగా మరియు పరిశ్రమలకు సిద్ధం చేయడంపై దృష్టి సారించబడింది" అని తెలిపారు. వైస్-చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎలైట్ డిజిటల్ క్యాంపస్ ద్వారా ఏ ఐ ఆధారిత విద్యా వాతావరణం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. గూగుల్ క్లౌడ్‌కి చెందిన ప్రతినిధి బృందం తో పాటు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డా. ఎస్. రమా శ్రీ (ప్రో వైస్-చాన్సలర్, అకడమిక్స్), డా. ఎ. రమేష్ (ప్రో వైస్-చాన్సలర్, ఇంజనీరింగ్ %డ% సైన్సెస్), డా. రవి థంగజాం (ప్రో వైస్-చాన్సలర్, స్ట్రాటజీ %డ% పార్ట్‌నర్‌షిప్స్) మరియు డా. జి. సురేష్ (రిజిస్ట్రార్), హాజరయ్యారు.. ఈ కార్యక్రమం కో.ఆర్డినేటర్ గా ఐ.టి. విభాగం అధిపతి డా. ఎం. రాజబాబు వ్యవహరించారు.

# అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండి

**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయానికి సంబంధించి విజ్ఞప్తి**

**ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** అనంతపురం నగరంలోని ఆలయాల పునర్నిర్మాణం, ఇతర సౌకర్యాల కల్పనకు సహకారం అందించాలని.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం మొత్తం అంచనా వ్యయంలో 20శాతం దాతల సహకారం తీసుకోవాలని ఉందని.. అయితే అంత మొత్తంలో దాతల నుంచి సమకూరే అవకాశం లేదన్నారు. అందుకే దాతల సహకారాన్ని దయచేసి 10శాతం తగ్గించాలని కోరారు. మిగిలిన 90శాతంకి సంబంధించి పూర్తి అంచనా వ్యయాన్ని కామన్ గుడ్ ఫండ్ (%జ+ఖీ%) నుంచి మంజూరు చేయాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. మొదటి రోడ్డు ఆలయంతో పాటు మిగిలిన ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# వాహనాల తనిఖీ రహదారి భద్రతా నియమాల అమలు... అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయడమే ధ్యేయంగా వెహికల్ చెకింగ్

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో వాహనాల తనిఖీ





అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు... జాతీయ/రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని...సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేసిన పోలీసులు అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి డ్రోన్లతో నిఘా

జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిల్లో డ్రోన్ల ద్వారా నిఘావేసిన ఆయా పోలీసులు







అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిల్లో ఆయా పోలీసులు డ్రోన్లు ఎగురవేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి అనంతపురం టూటౌన్, ఫోర్త్ టౌన్ , గుత్తి, కళ్యాణదుర్గం, తదితర పోలీసు స్టేషన్ల పరిధిల్లో డ్రోన్లతో నిఘా వేశారు. ఈ డ్రోన్స్ ద్వారా లా %డ% ఆర్డర్, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ లో భాగంగా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుటలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెడుతున్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుగా పోలీసులు కృషి చేస్తున్నారు.

# బధిరుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం...

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్








అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** బధిరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు . మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా విభిన్నప్రతిభావంతులు,హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల మరియుసైన్ లాంగ్వేజ్ దినోత్సవకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,ప్రత్యేకఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత అంతర్జాతీయబధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. వినికిడి లోపం అనేది ఒక బలహీనత కాదని అది ఒక ప్రత్యేకమైన జీవనశైలి అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో వినికిడి లోపం ఉన్నవారు ఒకఅంతర్భాగమని వారందరూ కూడా మనలాగే కలలు ,ఆశయాలు ,సామర్థ్యాలు కలిగిఉంటారని ముఖ్యంగా సైగల భాష ద్వారా వారు తమ భావాలను,ఆలోచనలను వ్యక్తపరచగలరని తెలిపారు. బధిరులను ఆత్మీయంగా పలకరించే క్రమంలో సైగల భాషను నేర్చుకోవడం ద్వారా వారితో మరింత సులువుగా ఉండ వచ్చునని, అలాగే వారి ఆలోచనలు భావాలను కూడా గుర్తించేందుకు వీలుంటుంది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర. ప్రభుత్వాలు సమాజంలో వినికిడి లోపం ఉన్న వారిని అన్ని విధాల ఆదుకునేందుకు వారినిఅనేకవిధాలకార్యక్రమాల ద్వారా అవకాశాలు కల్పించడం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య ఉద్యోగం ఆరోగ్య సంరక్షమ వంటి రంగాలలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు కలెక్టర్ గారు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాల ఏర్పాటు పాఠశాలల్లో సైగల భాష ఉపాధ్యాయులు నియమించడం, అర్హులకు ప్రభుత్వఉద్యోగాలుకల్పించడం, పని ప్రదేశాలలో సైగ భాషలో సంభాషించే విధంగా అవకాశం కల్పించడం వంటివి జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బదురుల సంక్షేమం కొరకు అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు 45 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అర్హులైన 6, 707 మంది బదురులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు.బధిరులు కూడా మనోధైర్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాలలోనూ విజయం సాధించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా బధిరుల సమస్యలనుపరిష్కరించుటకు తన వంతు సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే బధిరుల ఉన్నతికి సంబంధిత శాఖలు మానతా దృక్పథముతో పర్యవేక్షణ చర్యలు తీసుకొని వారిని తగినంతగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బధిరులలో కూడా అనేక ప్రతిభ పటవాలు నైపుణ్యాలు ఉంటాయని వాటిని గుర్తించి సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవాదృక్పథంతోసేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా అర్హులకు శ్రవణ యంత్రములు ల్యాప్ టాప్ లు, టచ్ ఫోన్లు తదితర వాటిని పంపిణీచేయడంజరుగుతుందని అలిమ్కో ద్వారా జిల్లాలో 948 మంది బదిరులను శ్రవణ యంత్రంల కొరకు గుర్తించడం జరిగిందని త్వరలోనే వాటిని పంపిణీ చేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. బదురుల సంక్షేమానికి సంఘం ఏర్పాటు కొరకు ప్రభుత్వ భవనం కావాలని అడిగినందున దీని పై అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే గతంలో నెల్లూరుజిల్లాలోపనిచేస్తున్నపుడు సి ఆర్ సి సెంటర్ ద్వారా అన్ని రకాల ఉపకరణాలు అందించామని అలాగే ఈ విభిన్న ప్రతిభా వంతుల కొరకు జిల్లా కార్యాలయంలో సిప్డా ద్వారా ర్యాంప్ లు , లిఫ్ట్ తదితర వాటి ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు తెప్పించి ప్రభుత్వానికి సమర్పించే విధంగాచర్యలుతీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులను 2011 జనాభా లెక్కల ప్రకారం లక్ష మంది దాకా గుర్తించడం జరిగిందని ఇప్పటివరకు 50వేల మంది దాకా యుడిఐ డి కార్డులు మంజూరు కాగా మిగిలిన 50 వేల మందికి వీలైనంత త్వరగా గుర్తింపు కార్డులను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల ఛైర్మన్ శ్రీ గడుపుటి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బదిరులకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభిన్నప్రతిభావంతులకార్పొరేషన్ ద్వారా బహిరులకు అవసరమైన సేవలను అందిస్తామని ప్రస్తుతం టచ్ ఫోన్ లు , ల్యాప్ టాప్ లుకూడా ఇస్తున్నామని ఈ ప్రభుత్వం అన్ని విధాలా బదురుల సంక్షేమానికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతివాంతుల శాఖ ఏడి అర్చన సర్వ శిక్ష అభియాన్ పిడి శైలజ, ఆర్డిటి ప్రతినిధి రఫీ, పలువురు బదిరుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు లక్ష్మీ నరసింహా రాఘవేంద్ర రామతుల్లా శ్రీరాములు ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జాతీయ రహదారి, పారిశ్రామిక మరియు సోలార్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో**

**లక్ష్యం దిశగా ప్రగతి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**





పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, పారిశ్రామిక మరియు సోలార్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాలులో... జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, సోలార్, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్ కు సంబంధించి భూసేకరణ ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో భారతమాల పరియోజన ఫేజ్ - 1 లో భాగంగా... బెంగళూరు- కడప- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో జిల్లాలోని కోడూరు నుండి ఒద్దులపల్లి వరకు ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే అభివృద్ధిపై సమగ్రంగా సమీక్షించారు. ఇందుకు సంబంధించి ఇంకనూ 80 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని దానిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆయా అంశాలకు సంబంధించి సాధించాల్సిన లక్ష్యం, ఇప్పటివరకు సాధించింది ఎంత, మిగులు ఎంత, పెండింగ్ ఉండడానికి గల కారణాలు, కోర్టు కేసులు ఇతరత్ర సమస్యలు ఏమైనా ఉన్నాయా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఎన్ హెచ్ 342 ప్యాకేజ్- 1లో ముదిగుబ్బ బైపాస్ 1.78 కి.మీ రోడ్డు పనులు, బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో పరిహార ఆర్బిట్రేషన్ సమస్యలు, గరుగూతండా%-%గుంజేపల్లి గ్రామాల్లో సర్వీస్ రోడ్డు భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే ఎక్కడైనా ప్రభుత్వ కార్యాలయాలకు అప్రోచ్ రోడ్లు అవసరం ఉంటే వాటిని నిర్మించాల్సిందిగా ఎన్హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. అలాగే ప్యాకేజ్%-%2లో శెట్టిపల్లి అనెక్సర్స్ మూడు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. టోల్ ప్లాజా నిర్మాణం కొరకు ఇంకనూ అవసరమైన 18.92 ఎకరాల భూసమస్యను రైతుల అంగీకారంతో ఒక నెలలో పరిష్కరించాలని, గుమ్మయ్యగారి పల్లి గ్రామంలోని బోర్‌వెల్ సప్లిమెంటరీ అవార్డు వారంలో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బెంగళూరు%-%కడప - విజయవాడ కారిడార్ (%దీఖు%) లో 80.49 హెక్టార్ల భూమిపై కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలని సూచించారు. మలకవేమల, గోవునివారి పల్లి గ్రామాల అనెక్సర్స్ మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సివిల్ వివాదాలు ఉన్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత తాసిల్దార్లకు సూచించారు. ఎన్హెచ్ 716%+% ప్రాజెక్టు కు సంబంధించి ఇంకనూ 37 ఎకరాల అనెక్సర్స్ పెండింగ్‌లో ఉన్నాయని వాటి త్వరగా పూర్తి చేయాలని, పులగంపల్లి గ్రామ రోడ్డు సమస్యను ఒక వారంలో పరిష్కరించాలని ఆదేశించారు. గొరంట్ల మండలంలో 25 ఎకరాలు, హిందూపురం తహసీల్దార్ పరిధిలో 17 ఎకరాల అనెక్సర్స్ 15 రోజుల్లో క్లియర్ చేయాలని చెప్పారు. కూటగుల్ల గ్రామంలో పవర్ గ్రిడ్ టవర్స్ షిఫ్టింగ్‌పై రైతులతో చర్చించి అంగీకారం తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్హెచ్ 44లో విద్యుత్ లైన్ షిఫ్టింగ్ అంచనాలను రెండు రోజుల్లో సమర్పించాలని ఎస్పీడీసీఎల్ వారిని, ధర్మవరం పట్టణం కదిరి గేట్ వద్ద భూమిపై పనులు వెంటనే ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఏపీఐఐసీ పరిధిలో టెకులోడు గ్రామంలో 88 ఎకరాల భూమి రిక్విజిషన్ ఫైల్ పంపించాలని, జిల్లాలోని 28వేల ఎకరాల పారిశ్రామిక భూమిని ఫీల్డ్ లెవెల్లో పరిశీలించి వర్గీకరించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. 6 పార్కులు సిద్ధంగా ఉండగా ధర్మవరం పార్కు మాత్రమే పెండింగ్‌లో ఉందని కలెక్టర్ తెలిపారు. నెడ్ క్యాప్ పరిధిలో రామగిరి సోలార్ పార్క్ ప్రారంభోత్సవం త్వరలో భారత ప్రధానిచే వర్చువల్ గా ప్రారంభించే అవకాశం ఉందన్నారు. పిఎం కుసుం పథకంలో 20 సబ్‌స్టేషన్లు, 150 ఫీడర్లు గుర్తించబడ్డాయని చెప్పారు. తహసీల్దార్లు మండల స్థాయి ప్రజా సమస్యలను తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించాలన్నారు. ఏవైనా గుర్తించిన ఆక్రమణలను పోలీసులు సహకారంతో తొలగించాలని కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నెలకు ఒక రోజు గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని, శ్మశానవాటికల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ ఇంకా, ఆనంద్ కుమార్, ఎన్ హెచ్, ఏపీఐఐసీ, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.

**నవంబర్ మొదటివారం లోగా పూర్తి కావాలి.**

**- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్-**



పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పనులను వేగవంతంగా నవంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశించారు. మంగళవారం జాతీయ రహదారుల పనుల పురోగతిపై కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో తొలుత పుట్టపర్తి మండలం జగరాజుపల్లి హైవే, గండ్ల మారెమ్మ గుడి వద్ద, గువ్వల గట్టు పల్లి వద్దా తదితర ప్రాంతాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పనులను వేగవంతంగా నవంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా జాప్యానికి తావివ్వరాదని అన్నారు. పుట్టపర్తి నుండి కోడూరు వరకు 46.76 కిలోమీటర్ల నాలుగు లైన్ల రహదారి విస్తరణకు పనులు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 72 శాతం పనులు పూర్తి అయినవని మిగిలిన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జాతీయ రహదారుల అధికారులు కలెక్టర్ కు నివేదించారు. అలాగే శ్రీ సత్య సాయి శత జయంతి సందర్భంగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పుట్టపర్తి బైపాస్ రోడ్డు 15 కిలోమీటర్లు అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రస్తుతం వరకు 50% పనులు పూర్తికాబడినవని తెలిపారు. శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల కు అంత పూర్తి కావాలని జాతీయ రోడ్ల ఇరుపక్కల చెట్లు నాటాలని సామాజిక బాధ్యతగా చెట్లను పెంచాలని అన్నారు. చెట్లను అధికారుల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే రోడ్లకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల శాఖ డి ఈ గిడ్డయ్య, జేఈ కావ్య, అథారిటీ ఇంజనీర్ ఆర్ రవి, కాంట్రాక్టర్ ఎన్ ఎస్ పి ఆర్ భాస్కర్ రెడ్డి, ఎల్ ఎన్ మాల్వియా తదితర అధికారులు పాల్గొన్నారు.

# డీఐజీ ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



అన్నమయ్య జిల్లా, క్రైమ్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని, కర్నూలు డీఐజీ కార్యాలయంలో, అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలిశారు. ఈ సందర్భంలో జిల్లా పోలీసు కార్యకలాపాలు, ప్రజా భద్రతా చర్యలు, నేర నియంత్రణ పట్ల అనుసరిస్తున్న వ్యూహాలపై విశదంగా చర్చ జరిగింది. డీఐజీ మాట్లాడుతూ.. ప్రజా భద్రత ప్రథమ కర్తవ్యమని ప్రతి పోలీసు అధికారి గుర్తుంచుకోవాలి. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించడం ద్వారా పోలీసులు ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందగలరు. విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేస్తూ ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలి. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల దాకా పోలీసులు ప్రజలకు చేరువ కావడం అత్యంత అవసరం అని ప్రత్యేకంగా పేర్కొన్నారు. డీఐజీ సూచనలను అమలు చేస్తూ, జిల్లాలో ప్రజలకు మరింత చేరువైన పోలీసింగ్ అందించడానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, హామీ ఇచ్చారు. ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో జిల్లా పోలీసులు అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు.

# కోడి పందాలపై పోలీసుల డ్రోన్ నిఘా:

జిల్లాలో కోడి పందాలపై రెండు చోట్ల జరిగిన డ్రోన్ ఆపరేషన్లు సక్సెస్..





మదనపల్లి, రాయచోటి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** జిల్లాలో కోడి పందాలను అరికట్టేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలను వినూత్నంగా ఉపయోగిస్తున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, డ్రోన్ కెమెరా నిఘాతో మదనపల్లి, రాయచోటిలో రెండు వేర్వేరు ఆపరేషన్లలో కోడి పందెం రాయుళ్లను పట్టుకున్నారు.

### మదనపల్లి ఆపరేషన్:

?మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర గారి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. కోళ్లబైలు బాబు కాలనీలో కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, డ్రోన్ కెమెరా సహాయంతో పందెం రాయుళ్లను గుర్తించారు.

ముదివేడు ఎస్ఐ దిలీప్ మరియు పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని, పందెం రాయుళ్లను అరెస్ట్ చేశారు.

### రాయచోటి ఆపరేషన్:

రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బవరం హరిజనవాడ పంట పొలాల్లో జరుగుతున్న కోడి పందాలను కూడా డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించారు. ఎస్ఐలు జహీర్, బాలకృష్ణ మరియు పోలీసు బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమై, దాడి చేసి కోడి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ఈ కొత్త వ్యూహం కోడి పందెం రాయుళ్లకు గట్టి హెచ్చరికగా మారింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# అనంతపురం ఆర్డీటీ సమస్య పై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను కలిసిన జిల్లా నేతలు



అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** అనంతపురం ఆర్డీటీ సెంటర్ కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్న లోకేష్ దీనిపై కేంద్రం తో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పిన లోకేష్ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు లోకేష్ వెల్లడి త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని లోకేష్ హామీ సవిత, అనంతపురం జిల్లా మంత్రి సమస్య పరిష్కారానికి సీఎం, లోకేష్ హామీ ఇచ్చారు ఎట్టిపరిస్థితుల్లోనూ సంస్థకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు పరిటాల సునీత, రాప్తాడు ఎమ్మెల్యే ఆర్డీటీ సమస్యపై ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదు ముఖ్యమంత్రి చంద్రబాబు మాటగా మేం హామీ ఇస్తున్నాం ఎం.ఎస్.రాజు, మడకశిర ఎమ్మెల్యే సంస్థను రక్షించుకునే బాధ్యత మాది అమిలినేని సురేంద్రబాబు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే చంద్రబాబు, లోకేష్ లు ఇప్పటికే కేంద్రం తో సంప్రదింపులు జరుపుతున్నందున ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదు పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే సేవ్ అనంతపురం సేవ్ ఆర్డీటీ నినాదంతో జిల్లా ఎమ్మెల్యేలు అంతా ఏకతాటిపై ఉన్నాం దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే వైసీపీ రెచ్చగొట్టే చర్యల్ని ప్రజలెవ్వరూ నమ్మట్లేదు

# “ దివ్యం” అవార్డుల మహోత్సవం.

## ఎస్.మధుసూదన్ నాయక్ కు బెస్ట్ జోనల్ కోఆర్డినేటర్ “దివ్యం” అవార్డు బహుకరణ.




అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 23:** డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ అసోసియేషన్, రాజస్థాన్ డిఫరెంట్లీ ఏబుల్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా “దివ్యం” అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని జయపూర్ లో ఈ నెల 18వ తేదీ నిర్వహించారు. ఈ అవార్డును, దివ్యాంగుల క్రికెట్ క్రీడాకారులకు, దివ్యాంగుల క్రికెట్ సంఘం అధికారులకు, దివ్యాంగుల క్రికెట్ అభివృద్ధికి పాటుపడిన వారికి ఈ అవార్డులు అందజేశారని, దక్షిణ భారతదేశ నుండి ఎస్.మధుసూదన్ నాయక్ కి దక్షిణ భారతదేశంలో దివ్యాంగుల క్రికెట్ అభివృద్ధిలోనూ, అంతర్జాతీయ, జాతీయ టోర్నమెంట్ నిర్వహణలో పాలుపంచుకున్నట్టు విజయవంతంగా నిర్వహించినందుకు తన పాత్రను గుర్తించి ఈ అవార్డుని బహూకరించారని తెలిపారు. ఈ అవార్డు నన్ను వరించడం నిజంగా నన్ను మానసికంగా ఉత్సాహపరుస్తూ భావితరాలకి ఆదర్శప్రాయంగా మరియు భవిష్యత్తులో కార్య నిర్వహణకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఎస్.మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ అవార్డుల ప్రధానోచో కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర క్రీడా, యువజన వ్యవహారాల చైర్మన్ కే. పవన్, డిఫరెంట్ లేబుల్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రవి చౌహాన్, రాజస్థాన్ క్రికెట్ సంగం ప్రతినిధులు, రాజస్థాన్ రాయల్స్ ప్రముఖ అధికారులు ఈ అవార్డులో ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బంగారం, వెండి ధరల జోరు..

# వాళ్లకు మస్త్ లాభాలు.. మీరూ ఇలా చేస్తే..

దేశంలోని యువత బంగారం కొనడం కంటే బంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం బెటర్ అని అనుకుంటున్నారు. అటు బంగారం, వెండి కూడా మంచి లాభాలను తెచ్చిపెడుతున్నాయి. వెండి ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారు %జుఖీ%లు 40శాతం వృద్ధిని సాధించాయి. గత కొంతకాలంగా బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి. ద్రవ్యోల్బణం భయాలు, పెరుగుతున్న అప్పులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించడం వంటి కారణాల వల్ల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఇదే సమయంలో వెండి ధరలు కూడా పైపైకి పోతున్నాయి. ఈ పరిస్థితులను ఇన్వెస్టర్స్, యువత బాగా సద్వినియోగం చేసుకుంటుంది. చాలా మంది బంగారం, వెండి ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. భౌతిక బంగారానికి బదులుగా ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని యువత నమ్ముతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు, బంగారం, వెండి ఈటీఎఫ్‌లు రెండూ మంచి రాబడిని అందించాయి. వెండి %జుఖీ%లు ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారు %జుఖీ%లు 40శాతం వృద్ధిని సాధించాయి. బంగారం-వెండి ఈటీఎఫ్‌ల ప్రత్యేకతలుబంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. దీనికి కేవలం డీమ్యాట్ ఖాతా ఉంటే సరిపోతుంది. అంతేకాకుండా మీరు వీటి యూనిట్లను స్టాక్ మార్కెట్లో సులభంగా కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు. వెండి ఈటీఎఫ్‌లు బంగారు ఈటీఎఫ్‌ల కంటే కొంత తక్కువ లిక్విడిటీని కలిగి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలిక పెట్టుబడికి ఇది పెద్ద సమస్య కాదు.దేనిలో పెట్టుబడి పెట్టాలి?సిల్వర్ ఈటీఎఫ్‌లు 2022లో మార్కెట్లోకి వచ్చాయి. అయితే గోల్డ్ ఈటీఎఫ్‌లు చాలా కాలంగా అందుబాటులో ఉన్నాయి. ఈ రెండింటిలోని అంతర్లీన ఆస్తులు బులియన్ కాబట్టి, మీరు మీ ప్రాధాన్యతలను బట్టి దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. వీటి రాబడి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల పనితీరుపై ఆధారపడి ఉంటుంది. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాది నాటికి వెండి ధర కిలోకు రూ.1.5 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అదేవిధంగా బంగారం కూడా మంచి వృద్ధిని సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి.

# పండగల సీజన్ వచ్చేస్తోంది.. మరి బంగారం ధర తగ్గుతుందా? నిపుణులు ఏం చెబుతున్నారు..



భారతదేశంలో బంగారం ధరలు ఇటీవల రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పండగల సీజన్ దగ్గరపడుతున్నా డిమాండ్ తగ్గలేదు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోలు విధానాలు దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తు లో ధరలు మరింత పెరగవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు.భారత్‌లో బంగారం ధరలు ఇటీవల ఆల్ టైమ్ రికార్డ్‌కు చేరుకున్నాయి. పండుగలు, వివాహాల సీజన్ దగ్గర పడుతున్న కొద్దీ, ధర విపరీతంగా పెరిగినా డిమాండ్ మాత్రం స్థిరంగానే ఉంటుందని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. బంగారం ధర ఇంతలా పెరిగేందుకు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, సాంప్రదాయ కొనుగోళ్ల విధానాలే కారణం అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆస్పెక్ట్ బులియన్ అండ్ రిఫైనరీ %జజుూ% దర్శన్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక ధోరణులు ధరల పెరుగుదలకు మద్దతు ఇస్తున్నాయి అని అన్నారు. ఇండియన్ బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (%×దీజీూ%) వైస్ ప్రెసిడెంట్, ఆస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ అక్ష కాంబోజ్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, బలమైన పెట్టుబడిదారుల కోరిక, %ఖూ% ద్రవ్య విధానం సడలింపు అంచనాల కారణంగా బంగారం ఇటీవల ఆల్ టైమ్ గరిష్టాలను తాకిందని అన్నారు. అయితే ఇప్పట్లో ధరలు తగ్గడం కష్టం, కాబట్టి ధర తగ్గుదల కోసం వేచి ఉండటం కంటే కొనుగోలు వ్యూహం సురక్షితం అని అన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ప్రస్తుతం ఔన్సుకు 3,650 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ప్రపంచ ఆర్థిక సంస్థల అంచనాలు భవిష్యత్ ధరలకు విస్తృత స్పెక్ట్రమ్‌ను సూచిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఔన్సుకు 3,650 డాలర్లు, సిటీగ్రూప్ ఔన్సుకు 4,000 డాలర్లు, గోల్డ్‌మన్ సాచ్స్ ఔన్సుకు 5,000 డారల్లు, స్విస్ ఆసియా 2032 నాటికి ఔన్సుకు 8,000%-%12,000 డాలర్లుగా అంచనా వేస్తున్నాయి. క్యాపిటల్ లీగ్ భాగస్వామి రాజుల్ కొఠారి బంగారం ధరల పెరుగుదల కొనసాగే అవకాశం ఉందని అన్నారు. భౌగోళిక రాజకీయ లేదా ద్రవ్యోల్బణ ఆందోళనలు తీవ్రమైతే ఔన్సుకు 3,700%-%3,800 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే స్వల్పకాలిక సాంకేతిక నిపుణులు మాత్రం భిన్నంగా చెబుతున్నారు. 2%-%5 శాతం ధర తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. ధరలను తాత్కాలికంగా ఔన్సుకు 3,500%-%3,600 పరిధిలోకి వస్తాయని అన్నారు. రిటైల్ పెట్టుబడిదారుల కోసం కొనుగోలు వ్యూహం నిపుణులు రికార్డు గరిష్ట స్థాయిలలో ఒకేసారి కొనుగోళ్లు చేయడం కంటే అస్థిరమైన కొనుగోలు వ్యూహాన్ని సిఫార్సు చేస్తున్నారు.

# ఫ్యాన్సీ నంబర్ క్రేజే వేరప్పా.. ఒక్క రోజులో రూ.64 లక్షల ఆదాయం! ఒక్క నంబర్ రూ.25 లక్షలు

తెలంగాణలో ఫ్యాన్సీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్లకు ఉన్న డిమాండ్‌ను చూపిస్తూ, ఖైరతాబాద్ %=ూ% వేలంలో రూ.63,77,361 ఆదాయం సమకూరింది. హెటెరో డ్రగ్స్ రూ.25,50,200 చెల్లించి %ు+09జీ% 9999 నంబర్‌ను దక్కించుకుంది. ఇతర సంస్థలు, వ్యక్తులు కూడా లక్షల్లో ఖర్చు చేసి ప్రత్యేక నంబర్లను కొనుగోలు చేశారు. ఫ్యాన్సీ నంబర్ క్రేజే వేరప్పా.. ఒక్క రోజులో రూ.64 లక్షల ఆదాయం! ఒక్క నంబర్ రూ.25 లక్షలువాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లలో ఫ్యాన్సీ నంబర్లకు ఉండే క్రేజ్ గురించి తెలిసిందే. కొంతమంది లక్కీ నంబర్ల కోసం, మరి కొంతమంది సీరియల్ నంబర్ల కోసం ఎంతైనా ఖర్చు పెడుతూ ఉంటారు. లక్షలు పెట్టి కొన్న తమ వాహనానికి అంతే స్పెషల్ నంబర్ ఉండాలని అనుకుంటారు. వాహనదారుల్లో ఉండే ఈ క్రేజ్‌ను ప్రభుత్వం క్యాష్ చేసుకుంటుంది కూడా. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 12న ఖైరతాబాద్ రవాణా కార్యాలయంలో ఫ్యాన్సీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వేలం నిర్వహించారు. ఈ వేలంలో చాలా మంది పోటాపోటీగా పాల్గొన్నారు. ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ల అమ్మకం ద్వారా వేలం పాటలో ఒక్క రోజులోనే మొత్తం రూ.63,77,361 ఆదాయం వచ్చినట్లు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ ప్రకటించారు. జనాల్లో ఈ ఫ్యాన్సీ నంబర్ అంటే ఎంత పిచ్చి ఉందో ఈ ఆదాయం చూసి చెప్పొచ్చు.

# వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..



ఏది కావాలన్నా, ఏ పని చేయాలన్న డబ్బు కావాల్సిందే. డబ్బుతోనే అంతా ముడిపడి ఉంటుంది. అయితే తక్కువ జీతం ఉన్నవాళ్లు రూ.కోటి సంపాదించడం అసాధ్యం అనుకుంటారు. కానీ కొంచెం తెలివి ఉపయోగిస్తే అది చాలా ఈజీ అని ఆర్థిక నిపుణులు అంటున్నారు.నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు. దీనికి చేయాల్సిందిల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యంమొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.కాంపౌండింగ్ మ్యాజిక్:మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.సరైన పెట్టుబడులు ఎంచుకోండి:క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.అప్పులకు దూరంగా ఉండండి:అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించుకోకుండా, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..ఏది కావాలన్నా, ఏ పని చేయాలన్న డబ్బు కావాల్సిందే. డబ్బుతోనే అంతా ముడిపడి ఉంటుంది. అయితే తక్కువ జీతం ఉన్నవాళ్లు రూ.కోటి సంపాదించడం అసాధ్యం అనుకుంటారు. కానీ కొంచెం తెలివి ఉపయోగిస్తే అది చాలా ఈజీ అని ఆర్థిక నిపుణులు అంటున్నారు.వారెవ్వా.. నెలకు రూ.6 వేలతో కోటి సంపాదన.. సింపుల్‌గా ఇలా చేయండి..నెలకు రూ.25,000 సంపాదనతో కోటి రూపాయలు సంపాదించడం అసాధ్యం అని మీరు అనుకుంటున్నారా? కానీ అది నిజం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన పొదుపు, తెలివైన పెట్టుబడులతో ఎవరైనా కోటీశ్వరులు కావచ్చు. దీనికి చేయాల్సిందిల్లా చిన్న పొదుపుతో ప్రారంభించి, దానిని దీర్ఘకాలిక పెట్టుబడిగా మార్చడమే.బడ్జెట్ వేసుకోవడం చాలా ముఖ్యంమొదటి అడుగు మీ ఖర్చులను నియంత్రించడం. మీ ఆదాయంలో ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎంత పొదుపు చేస్తున్నారు అనేది ఎప్పటికప్పుడు చూసుకోవడం అవసరం. నెలకు రూ. 25,000 జీతం వస్తే.. అందులో 20శాతం నుంచి 30శాతం అంటే రూ.5,000 నుంచి రూ.7,500 వరకు పొదుపు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోండి. మీరు ఎంత త్వరగా పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ డబ్బు అంత వేగంగా పెరుగుతుంది.కాంపౌండింగ్ మ్యాజిక్:మీరు పొదుపు చేసిన డబ్బును తెలివిగా పెట్టుబడి పెడితే.. అది కాలక్రమేణా భారీగా పెరుగుతుంది. దీనినే కాంపౌండింగ్ అని అంటారు. ఉదాహరణకు.. మీరు ప్రతి నెలా రూ. 6,000ను ఏదైనా మంచి మ్యూచువల్ ఫండ్‌లో 12శాతం సగటు వార్షిక రాబడితో పెట్టుబడి పెడితే, కేవలం 24 ఏళ్లలోనే మీ దగ్గర కోటి రూపాయలకు పైగా డబ్బు జమవుతుంది. మీరు చేసే చిన్న చిన్న పొదుపులే పెద్ద సంపదగా మారడానికి కాంపౌండింగ్ సహాయపడుతుంది.సరైన పెట్టుబడులు ఎంచుకోండి:క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవడానికి మంచి మార్గాలు. మీకు రిస్క్ తీసుకోవడం ఇష్టం లేకపోతే, ఈక్విటీ మరియు డెట్ ఫండ్స్ కలయికతో కూడిన పెట్టుబడులను ఎంచుకోవచ్చు. మీ పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం చాలా అవసరం.అప్పులకు దూరంగా ఉండండి:అధిక వడ్డీ ఉండే అప్పులు, పర్సనల్ లోన్స్, క్రెడిట్ కార్డులు మీ సంపాదనను హరిస్తాయి. వాటికి దూరంగా ఉండటం మంచిది. అలాగే కనీసం 6-12 నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం కూడా ముఖ్యం. ఇది ఆర్థిక కష్టాల సమయంలో మీ పెట్టుబడులను వెనక్కి తీసుకోకుండా కాపాడుతుంది. సంపదను నిర్మించడం అనేది ఒక సుదీర్ఘ ప్రక్రియ. మార్కెట్ ఒడిదుడుకులను పట్టించుకోకుండా, క్రమశిక్షణతో మీ పెట్టుబడులను కొనసాగిస్తే మీరు తప్పకుండా మీ లక్ష్యాన్ని చేరుకోగలరు. నెలకు రూ.25,000 జీతంతో కూడా మీరు కోటీశ్వరులు కాగలరని గుర్తుంచుకోండి.

# రైలు ప్రయాణంలో ఈ ఒక్క పొరపాటు చేస్తే చాలు.. జరిమానా, శిక్ష పడుతుంది



మన ఇండియన్ రైల్వేలో రకరకాల నియమ నిబంధనలు ఉంటాయి. ప్రయాణికులు అన్నింటిని కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. రైళ్లలో సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకు ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. అయితే చిన్నపాటి పొరపాటు చేసినా జరిమానాతో పాటు శిక్ష పడే అవకాశాలు కూడా ఉంటాయి..: ప్రతి ఒక్కరు రైలు ప్రయాణం చేసే ఉంటారు. తక్కువ ఛార్జీలు ఉండటం కారణంగా సామాన్యులు సైతం రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. ఇక రైలు ప్రయాణం చేసేటప్పుడు కొన్ని విషయాలు గుర్తించుకోవడం చాలా ముఖ్యం. రైల్వే నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులు ఏదైనా పొరపాటు చేస్తే శిక్ష, జరిమానా పడే అవకాశం ఉంటుందని గుర్తించుకోవాలి.ఇది కూడా చదవండి: 5 ఏళ్లలో అద్భుతాలు చేసిన 15 రూపాయల స్టాక్.. రూ.1 లక్షకు రూ.12 కోట్ల రాబడిముఖ్యంగా రైలులో చైన్ లాగడం. దీని గురించి అందరికి తెలిసే ఉంటుంది. కానీ కొందరు అనవసరంగా రైలులో చైన్ లాగినట్లయితే అందుకు శిక్షను, జరిమానాను అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైల్లో ప్రయాణించేటప్పుడు అనువుగా ఉంది కదా అని మీ బ్యాగులు, ఇతర లగేజీని ఎక్కడపడితే అక్కడ తగిలిస్తే కూడా తప్పే అవుతుంది. ఇకపై అలా చేస్తే మీకు ఫైన్ తప్పదు. జరిమాననే కాకుండా శిక్ష కూడా పడవచ్చు. రైలును అత్యవసరంగా ఆపాల్సి వచ్చినప్పుడు ఉపయోగించే చైన్ గురించి తరచూ రైల్లో ప్రయాణించేవారికి.. తెలిసే ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితుల్లో రైలును ఆపేందుకు ప్రతి బోగీలోనూ ఒక చైన్ తో ప్రత్యేక ఏర్పాటును చేస్తుంది రైల్వే.దీనిని లాగినప్పుడు ఆటోమేటిక్‌గా రైలుకు బ్రేకులు పడి ఆగిపోతుంటుంది. అయితే ఇప్పుడు ఈ చైన్ పద్ధతిని మార్చి, దాని స్థానంలో పాసింజర్స్ ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ డివైజ్ అమర్చారు. ఇది ఎరుపురంగులో ఉంటుంది. అంతేకాదు అది హ్యాండిల్‌ను పోలి ఉంటుంది. దీంతో ప్రయాణికులు దానికి బ్యాగులు, సెల్‌ఫోన్లు లాంటివి తగిలిస్తున్నారు. దీనివల్ల ఆ పరికరం ఆటోమేటిక్‌గా లాక్ అయ్యి రైలు నిలిచిపోతుంది. కొన్ని రైళ్లలో చైన్ కూడా ఉటుంది. ఇది కూడా చదవండి: రైలు ప్రయాణంలో ఈ ఒక్క పొరపాటు చేస్తే చాలు.. జరిమానా, శిక్ష పడుతుంది ముఖ్యంగా రైలులో చైన్ లాగడం. దీని గురించి అందరికి తెలిసే ఉంటుంది. కానీ కొందరు అనవసరంగా రైలులో చైన్ లాగినట్లయితే అందుకు శిక్షను, జరిమానాను అనుభవించాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైల్లో ప్రయాణించేటప్పుడు అనువుగా ఉంది కదా అని మీ బ్యాగులు, ఇతర లగేజీని ఎక్కడపడితే అక్కడ తగిలిస్తే కూడా తప్పే అవుతుంది. ఇకపై అలా చేస్తే మీకు ఫైన్ తప్పదు. జరిమాననే కాకుండా శిక్ష కూడా పడవచ్చు. రైలును అత్యవసరంగా ఆపాల్సి వచ్చినప్పుడు ఉపయోగించే చైన్ గురించి తరచూ రైల్లో ప్రయాణించేవారికి.. తెలిసే ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కానీ, లేదా అత్యవసర పరిస్థితుల్లో రైలును ఆపేందుకు ప్రతి బోగీలోనూ ఒక చైన్ తో ప్రత్యేక ఏర్పాటును చేస్తుంది రైల్వే.దీనిని లాగినప్పుడు ఆటోమేటిక్‌గా రైలుకు బ్రేకులు పడి ఆగిపోతుంటుంది. అయితే ఇప్పుడు ఈ చైన్ పద్ధతిని మార్చి, దాని స్థానంలో పాసింజర్స్ ఎమర్జెన్సీ అలారం సిగ్నలింగ్ డివైజ్ అమర్చారు. ఇది ఎరుపురంగులో ఉంటుంది. అంతేకాదు అది హ్యాండిల్‌ను పోలి ఉంటుంది. దీంతో ప్రయాణికులు దానికి బ్యాగులు, సెల్‌ఫోన్లు లాంటివి తగిలిస్తున్నారు. దీనివల్ల ఆ పరికరం ఆటోమేటిక్‌గా లాక్ అయ్యి రైలు నిలిచిపోతుంది. కొన్ని రైళ్లలో చైన్ కూడా ఉటుంది.ఇది కూడా చదవండి: %జుశ్రీవమ్షతీఅష ాాెశీశీవతీ%: ఒక్కసారి ఛార్జ్ చేస్తే 156 కి.మీ ప్రయాణం.. దీన్ని చూస్తేనే కొనేస్తారు!ఇది చట్టరిత్యా నేరమని, ఇలాంటి నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా పడుతుందని రైల్వే శాఖ హెచ్చరిస్తోంది. ఈ తరహా ఘటనలు అక్టోబరు వరకూ డివిజన్ వ్యాప్తంగా 2,159 జరిగినట్టు రైల్వే అధికారుల నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రయాణికులు సరైన కారణం లేకుండా అలారం చైన్ ఉపయోగించడం తీవ్రమైన నేరమని, రైల్వే చట్టం 141 సెక్షన్ ప్రకారం 1000 రూపాయిలు జరిమానా, లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇలాంటి విషయాల్లో రైలు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ప్రయాణం చేసేటప్పుడు మీ లగేజీని ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా జాగ్రత్తగా ఉండండి. తెలియకుండా చైన్‌కు బ్యాగులు తగిలించినట్లయితే రైలు ఆగిపోయే అవకాశం ఉంది. దీని వల్ల మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.ఇది చట్టరిత్యా నేరమని, ఇలాంటి నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా పడుతుందని రైల్వే శాఖ హెచ్చరిస్తోంది. ఈ తరహా ఘటనలు అక్టోబరు వరకూ డివిజన్ వ్యాప్తంగా 2,159 జరిగినట్టు రైల్వే అధికారుల నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రయాణికులు సరైన కారణం లేకుండా అలారం చైన్ ఉపయోగించడం తీవ్రమైన నేరమని, రైల్వే చట్టం 141 సెక్షన్ ప్రకారం 1000 రూపాయిలు జరిమానా, లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇలాంటి విషయాల్లో రైలు ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ప్రయాణం చేసేటప్పుడు మీ లగేజీని ఎక్కడ పడితే అక్కడ ఉంచకుండా జాగ్రత్తగా ఉండండి. తెలియకుండా చైన్‌కు బ్యాగులు తగిలించినట్లయితే రైలు ఆగిపోయే అవకాశం ఉంది. దీని వల్ల మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.


# డీమార్ట్‌లో షాపింగ్ చేస్తున్నారా..? ఇలా చేస్తే.. మీ బడ్జెట్ షాపింగ్‌తో భారీ తగ్గింపులు..




డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..అనేది మధ్యతరగతి ప్రజలకు ఇష్టమైన స్టోర్. %ణమీఱతీ% సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది.. కాబట్టి, ప్రజలు %ణమీఱతీ%లో వస్తువులను కొనుగోలు చేస్తారు. చాలా మంది డి మార్ట్‌లో గృహోపకరణాల నుండి విద్యుత్ ఉపకరణాల వరకు కొనడానికి ఇష్టపడతారు. అందుకే డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..కస్టమర్లను ఆకర్షించడానికి %ణహీూ=ు% పండుగలు లేదా ప్రత్యేక రోజులలో డిస్కౌంట్లను అందిస్తుంది. కొన్నిసార్లు వారాంతాల్లో కూడా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. డిమార్ట్ షాపింగ్‌లో కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్, బట్టలు, బ్రాండెడ్ ఉత్పత్తులను తక్కువ ధరలకు విక్రయిస్తుంది. కొన్నిసార్లు మీరు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటే తక్కువ ధరలకు డిమార్ట్‌లో కొన్ని వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అలాంటప్పుడు మీరు ఉత్పత్తులు చౌకగా ఉన్నాయని వాటిని కొనకూడదు. వాటి నాణ్యతపై కూడా శ్రద్ధ వహించాలి.ఎందుకంటే..%ణమీఱతీ% లో ఈ ఆఫర్లు ఉన్న ఉత్పత్తులు ఎక్కువగా పాత స్టాక్ లో కనిపిస్తుంటాయి. అందుకే ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలను కొనుగోలు చేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే రిటర్న్ పాలసీ. కొన్ని వస్తువులు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవి తిరిగి ఇవ్వబడవు. లోదుస్తులు, సౌందర్య సాధనాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను తిరిగి ఇవ్వలేము. అదేవిధంగా, లోని కొన్ని వస్తువులను కూడా తిరిగి ఇవ్వలేము. అలాంటప్పుడు మీరు కొంటున్న ఉత్పత్తులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని తీసుకోవటం ఉత్తమం.ఫారెన్ ప్రియురాలితో ఇంటికి వచ్చిన కొడుకు.కుటుంబ సభ్యుల రియాక్షన్ షాపింగ్ చిట్కాలు: కొన్ని వస్తువులు ‘స్టాక్ ఉన్నంత వరకు’ మాత్రమే అమ్ముడవుతాయి. కాబట్టి, మీరు వాటిని కొనుగోలు చేస్తే మీకు అవసరమైన నాణ్యత, ధర, రిటర్న్ పాలసీని పూర్తిగా చెక్ చేయకుండా వాటిని కొనుగోలు చేయకూడదు. డి-మార్ట్ సాధారణంగా గడువు తేదీకి దగ్గరగా ఉన్న వస్తువులపై అధిక డిస్కౌంట్లను అందిస్తుంది. అలాంటప్పుడు ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు.డీమార్ట్‌లో షాపింగ్ చేస్తున్నారా..? ఇలా చేస్తే.. మీ బడ్జెట్ షాపింగ్‌తో భారీ తగ్గింపులు..! అనేది మధ్యతరగతి ప్రజలకు ఇష్టమైన స్టోర్. %ణమీఱతీ% సరసమైన ధరలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది.. కాబట్టి, ప్రజలు %ణమీఱతీ%లో వస్తువులను కొనుగోలు చేస్తారు. చాలా మంది డి మార్ట్‌లో గృహోపకరణాల నుండి విద్యుత్ ఉపకరణాల వరకు కొనడానికి ఇష్టపడతారు. అందుకే డిమార్ట్‌లు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం ఇది మెట్రో నగరాలు, చిన్న పట్టణాలలో కూడా విస్తరిస్తోంది. అయితే, డి-మార్ట్‌కు వెళ్లే కస్టమర్లు గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని మీరు డి-మార్ట్‌లో షాపింగ్ చేయడం ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. అవేంటో ఇక్కడ చూద్దాం..కస్టమర్లను ఆకర్షించడానికి %ణహీూ=ు% పండుగలు లేదా ప్రత్యేక రోజులలో డిస్కౌంట్లను అందిస్తుంది. కొన్నిసార్లు వారాంతాల్లో కూడా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. డిమార్ట్ షాపింగ్‌లో కిరాణా సామాగ్రి, ఎలక్ట్రానిక్స్, బట్టలు, బ్రాండెడ్ ఉత్పత్తులను తక్కువ ధరలకు విక్రయిస్తుంది. కొన్నిసార్లు మీరు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల కంటే తక్కువ ధరలకు డిమార్ట్‌లో కొన్ని వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అలాంటప్పుడు మీరు ఉత్పత్తులు చౌకగా ఉన్నాయని వాటిని కొనకూడదు. వాటి నాణ్యతపై కూడా శ్రద్ధ వహించాలి. ఈ ఆఫర్లు ఉన్న ఉత్పత్తులు ఎక్కువగా పాత స్టాక్ లో కనిపిస్తుంటాయి. అందుకే ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలను కొనుగోలు చేసేటప్పుడు మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే రిటర్న్ పాలసీ. కొన్ని వస్తువులు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవి తిరిగి ఇవ్వబడవు. లోదుస్తులు, సౌందర్య సాధనాలు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను తిరిగి ఇవ్వలేము. అదేవిధంగా, %ణమీఱతీ% లోని కొన్ని వస్తువులను కూడా తిరిగి ఇవ్వలేము. అలాంటప్పుడు మీరు కొంటున్న ఉత్పత్తులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని తీసుకోవటం ఉత్తమం.షాపింగ్ చిట్కాలు: కొన్ని వస్తువులు ‘స్టాక్ ఉన్నంత వరకు’ మాత్రమే అమ్ముడవుతాయి. కాబట్టి, మీరు వాటిని కొనుగోలు చేస్తే మీకు అవసరమైన నాణ్యత, ధర, రిటర్న్ పాలసీని పూర్తిగా చెక్ చేయకుండా వాటిని కొనుగోలు చేయకూడదు. డి-మార్ట్ సాధారణంగా గడువు తేదీకి దగ్గరగా ఉన్న వస్తువులపై అధిక డిస్కౌంట్లను అందిస్తుంది. అలాంటప్పుడు ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు పెద్ద మొత్తంలో ఆదా చేయవచ్చు.

# Cinema

# ఆ లిస్ట్ లోకి బన్నీ.. ఇప్పటికే బాలయ్య, సూర్య..






ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. పుష్ప-2 మూవీ తర్వాత కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అనౌన్స్మెంట్ రాగా, ప్రస్తుతం మేకర్స్ ప్రీప్రొడక్షన్ వర్క్ జరుపు తున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తిగా.. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. అందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు మేకర్స్. అయితే అనౌన్స్మెంట్ నుంచే వేరే లెవెల్ లో సినిమాపై బజ్ క్రియేట్ కాగా.. మూవీ నెవ్వర్ బిఫోర్ అనేలా అట్లీ ప్లాన్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో క్యాస్టింగ్ ను ఫిక్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇం డియా రేంజ్ లో రానున్న ఆ మూ వీలో అల్లు అర్జున్.. హీరో, విలన్ రోల్స్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారికంగా ఎలాంటి అనౌన్స్మెంట్ రాకపోయినప్పటికీ.. టాక్ మాత్రం నిజమేనని తెలుస్తోంది. అయితే ఇప్పటికే అల్లు అర్జున్ కన్నా ముందు కొందరు హీరోలు హీరో, విలన్ రోల్స్ ను పోషించారు. అలా రెండు క్యారెక్టర్స్ లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ లిస్ట్ లో బాలకృష్ణ, సూర్య, కమల్ హాసన్ తదితరులు ఉన్నారు. సుల్తాన్ మూవీలో సూర్య, అభయ్ లో కమల్ హాసన్, రోబోలో రజినీకాంత్, మానవుడు దానవుడులో కృష్ణ, గోట్ లో విజయ్, ఫ్యాన్ లో షారుఖ్ ఖాన్, జగన్ లో శోభన్ బాబు సహా పలువురు హీరోలు.. డబుల్ క్యారెక్టర్స్ చేశారు. హీరో అండ్ విలన్ రోల్స్ లో కనిపించారు. కానీ వారిలో అందరూ మాత్రం హిట్స్ అందు కోలేకపోయారు. ఇప్పుడు పై హీరోల లిస్ట్ లో అల్లు అర్జున్ కూడా చేరనున్నారు. అయితే విలన్ గెటప్ లో నెవ్వర్ బిఫోర్ అవతార్ లో ఆయన కనిపించనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. అట్లీ డిజైన్ చేసిన తీరు చూస్తే ఎవరైనా షాక్ అవ్వడం గ్యారెంటీ అని టాక్ వినిపి స్తోంది. సైన్స్ ఫిక్షన్ . సైన్స్ ఫిక్షజానర్ మూవీ కనుక విలన్ రోల్ డిజైనింగ్ ఊహించని రీతిలో ఉండనుందట. ఇక మూవీ విషయానికొస్తే.. 2026లో సినిమా రిలీజ్ అవ్వ నున్నట్లు తెలుస్తోంది. ఐదు గురు హీరోయిన్స్ నటిస్తారని టాక్ వినిపి స్తోంది. అందులో సమంత ఒకరని వార్తలు రాగా.. ఆమె కాదని రీసెంట్ గా క్లారిటీ వచ్చింది. రూ.500 కోట్లకు బడ్జెట్ తో సన్ పిక్చర్స్ నిర్మి స్తున్న ఆ మూ వీలో పలు వురు విదేశీ నటులు కూడా ఉ న్నారని తెలుస్తోంది. మరి బన్నీ-అట్లీ మూవీ ఎప్పుడు మొదలవు తుందో వేచి

# దాని కోసం నాని మారుతున్నాడా?

రీసెంట్ గా హిట్3 సినిమా తో ప్రేక్షకుల ముందుకొచ్చిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు తన తర్వాతి సినిమా కోసం పెద్ద ఎత్తున మేకోవర్ చేయడానికి రెడీ అవుతున్నాడు. హిట్3 బాక్సాఫీస్ వద్ద దాదాపు ఆఖరి స్థాయికి చేరుకుంది. యూఎస్ఏ, నైజాం లాంటి ప్రాంతాల్లో హిట్3 బ్రేక్ ఈవెన్ అయి, మంచి కలెక్షన్లు రాబట్టుకుంది.కానీ మిగిలిన ఏరియాల్లో మాత్రం హిట్3 మిక్స్డ్ టాక్ తో నిరాశ పరిచిందనే చెప్పాలి. హిట్3 కోసం వీలైనంత కష్టపడటంతో పాటూ ఆ తర్వాత ప్రమోషన్స్ ను ఎంతో యాక్టివ్ గా నిర్వహించిన నాని, ఇప్పుడు చేసేదేమీ లేక తన తర్వాతి సినిమాపై ఫోకస్ పెట్టాడు. ప్రస్తుతం నాని అమెరికా టూర్ లో ఉన్న విషయం తెలిసిందే.త్వరలోనే ఇండియాకు తిరిగి రానున్న నాని, వచ్చిన తర్వాత ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ లో పాల్గొననున్నాడు. సికింద్రాబాద్ ప్రాంతంలో జరిగే పీరియాడికల్ డ్రామాగా ది ప్యారడైజ్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాని లుక్ నుంచి క్యారెక్టర్ వరకు అన్నీ చాలా కొత్తగా ఉండనున్నట్టు ఆల్రెడీ ప్యారడైజ్ నుంచి వచ్చిన రా స్టేట్‌మెంట్ చూస్తే అర్థమైపోతుంది. నానికి దసరా లాంటి బ్లాక్ బస్టర్ ను అందించిన శ్రీకాంత్ ఓదెల ది ప్యారడైజ్ కు దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. ఈసారి దసరాను మించిన మాస్ ఉంటుందని ఇప్పటికే నాని, శ్రీకాంత్ పలుమార్లు చెప్పగా, ఈ సినిమాలో నాని తెలంగాణ యాస మాట్లాడనున్నాడు. ప్యారడైజ్ మ్యాడ్ మ్యాక్స్ ఫిల్మ్ అని చెప్పిన నాని ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న నాని, నార్త్ లో మాత్రం ఇంకా తనదైన ముద్ర వేయలేకపోయాడు. ది ప్యారడైజ్ సినిమా తనకు పాన్ ఇండియన్ స్థాయిలో గుర్తింపు తెస్తుందని నాని నమ్ముతున్నాడు. ప్యారడైజ్ తో ఎలాగైనా దేశవ్యాప్తంగా తన ఉనికిని చాటాలని నాని టార్గెట్ గా పెట్టుకున్నాడు.




# రంగంలోకి నాల్గవ సింగం రెడీనా!

- సింగం 4 -%కి సమయం ఆసన్నమైందా? సూర్య మళ్లీ గర్జించాల్సిన సమయమొచ్చిందా? అంటే అవుననే అనాలి. సూర్యకి కొంత కాలంగా సరైన కమర్షియల్ సక్సెస్ ఒక్కటీ లేదు. %-%కంగువ%-% తో పీరియాడిక్ ప్రయత్నం చేసి భారీ దెబ్బ తిన్నాడు. ఇటీవలే %-%రెట్రో%-% కూడా రిలీజ్ అయింది. ఓ కమర్షియల్ ఎంటర్ టైనర్ గానే రిలీజ్ అయినా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. రెగ్యులర్ సినిమాగా తేలిపోయింది. దీంతో సూర్యకి బ్యాక్ టూ బ్యాక్ ఫెయిల్యూర్స్ తప్పలేదు. ప్రస్తుతం చేస్తోన్న 45వ చిత్రం పక్కా కమర్షియల్ ఎంటర్ టైనరే. కానీ దర్శకుడు కొత్త వాడు కావడంతో ఎలా ఉంటుంది? అనే టెన్షన్ అభిమానుల్లో ఉంది. ఈ నేపథ్యంలో అభిమానులు నాల్గవ %-%సింగం%-% రంగంలోకి దిగాలంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడు తున్నారు. ఉయ్ ఆర్ వెయిటింగ్ అంటూ పోస్టులు చేస్తున్నారు. నిజానికి సింగం 4 ఇప్పటికే చేయాలి. కానీ హరితో ఎందుకనో చేతులు కలపలేదు. %-%సింగం 3%-% రిలీజ్ అయి ఇప్పటికే ఏడేళ్లు గడిచిపోయింది. అప్పటి నుంచి సూర్య-హరి వేర్వేరు చిత్రాలు చేస్తున్నారు తప్ప %-%సింగం 4%-% గురించి ఆలోచించలేదు. %-%సింగం%-- -%సింగం 2%-%కి మధ్య కేవలం రెండు..మూడేళ్లు మాత్రమే గ్యాప్ తీసుకున్నారు. కానీ నాల్గవ సింగం విషయంలోనే డిలే చేస్తున్నారు. సరైన స్టోరీ పాయింట్ దొరక్కపోవడంతోనే ఆలస్యం జరుగుతుంది. పాయింట్ కుదిరిందంటే హరి మెరుపు వేగంతో అల్లుకుపోతాడు. అతడి సినిమాల ఫార్మెట్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. వన్ మ్యాన్ షోలా సాగిపోతుంది. హరి గత సినిమా రత్నం కూడా సరైన ఫలితం సాధించలేదు. ప్రస్తుతం ప్రశాంత్ హీరోగా ఓ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాతైనా నాల్గవ సింగం పనులు మొదలు పెట్టాలని అభిమానులు కోరుతున్నారు.






# ఫరియా రెడ్ గ్లామర్.. వ్వాటే క్యూట్ లుక్స్!

ఫరియా అబ్దుల్లా మరోసారి తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎరుపు రంగు డ్రెస్‌లో ఆమె ఫోజులు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా ఆమె స్టైలిష్ లుక్, వెనకకీ వదిలిన జుట్టు, ఫ్లవర్ హేర్ పిన్ స్టయిల్ ఆమెకు మరింత ప్రత్యేకత తెచ్చింది. ఒక్కో ఫొటోలో ఫరియా ఇచ్చిన హావభావాలు ఫ్యాన్స్‌కి కనువిందు చేస్తున్నాయి. ఫరియా కెరీర్ విషయానికొస్తే.. 'జాతిరత్నాలు' మూవీతో ఘనవిజయం అందుకున్న ఈ బ్యూటీ, ఆ తర్వాత 'మత్తు వదలరా 2', 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' వంటి సినిమాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ఫరియా, టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాల కోసం ఎదురుచూస్తోంది. తన సొగసు, టాలెంట్ నః రెండింటినీ సమంగా హైలెట్ చేస్తూ, గ్లామర్ పరంగా కూడా ఎక్స్‌ప్లోర్ అవుతోంది. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఈ ఫొటో షూట్ మరికొంత మంది డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ కళ్లల్లో పడేలా చేసింది. ఎరుపు రంగు గౌన్‌తో చేసిన ఈ బోల్డ్ ఫొటో షూట్‌లో ఫరియా గ్లామర్, క్యూట్‌నెస్ రెండింటినీ సమపాళ్లలో చూపించింది. ఫొటోలు మాత్రమే కాదు, అవి తీసిన విధానం, లైట్ ఎఫెక్ట్స్, ఫరియా ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ ఆన్‌లైన్‌లో మళ్లీ ట్రెండ్ అవుతున్నాయి. ఫరియా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండి, తరచూ ఫ్యాషన్ ఫొటోషూట్లతో పాటు వ్యక్తిగత లైఫ్‌కి సంబంధించిన కొన్ని ఫన్నీ అప్‌డేట్స్ కూడా షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాన్స్‌కి క్లోజ్‌గా ఉండే ప్రయత్నం చేస్తూ, ఒక వెర్సటైల్ యాక్ట్రెస్‌గా తనను మలచుకుంటోంది. తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌లో అమ్మడు ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. చివరగా మత్తు వదలరా 2సినిమాతో అమ్మడు మంచి విజయాన్ని అందుకుంది. ఇక నెక్స్ట్ ఒక తమిళ సినిమాలో కనిపించనుంది. తెలుగులో కూడా ఒక రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్లు టాక్.





# ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో



తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం





# సూపర్ హిట్ సీక్వెల్.. ఈసారేం చేస్తారో..?



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్ లో నిథిలన్ స్వామినాథన్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా మహారాజ. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా అది. లాస్ట్ ఇయర్ లో అటు కమర్షియల్ హిట్ గానే కాదు ప్రేక్షకుల ప్రశంసలు కూడా అదే రేంజ్ లో అందుకున్న సినిమా మహారాజ. ఈ సినిమాను దర్శకుడు తెరకెక్కించిన తీరు అందులో విజయ్ సేతుపతి యాక్టింగ్ దేనికదే ప్రత్యేకం అనిపించాయి. ఈ సినిమా తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా మంచి సక్సెస్ అందుకుంది. ఐతే మహారాజ సినిమా తో సూపర్ హిట్ అందుకున్న విజయ్ సేతుపతి, నిథిలన్ కాంబో ఈ మూవీ సీక్వెల్ కి రెడీ అవుతున్నారని తెలుస్తుంది. కోలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం నిథిలన్ స్వామినాథన్ మహారాజ సీక్వెల్ కథను సిద్ధం చేశాడట. ఆ కథ విజయ్ సేతుపతికి నచ్చేసిందని తెలుస్తుంది. త్వరలోనే సినిమా అనౌన్స్ మెంట్ రాబోతుందని అంటున్నారు. విజయ్ సేతుపతి కథ నమ్మి చేసిన సినిమా కాబట్టే ప్రాజెక్ట్ అంత మంచి సక్సెస్ అయ్యింది. మహారాజ సీక్వెల్ కథ ఎలా ఉంటుంది.. అందులో హీరో ఏం చేస్తాడన్నది ప్రస్తుతానికి సస్పెన్సే. ఆడియన్స్ కూడా మహారాజ లాంటి సినిమాలు చూడాలని ఆశపడుతున్నారు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల కన్నా బెటర్ గా కథతో పాటు ఒక మంచి మెసేజ్ తో మహారాజ వచ్చింది. అంతేకాదు ఆడియన్స్ ని ఎమోషనల్ గా మెప్పించింది. అందుకే సినిమాను అంత పెద్ద హిట్ చేశారు. మహారాజ సినిమాను ఈమధ్యనే జపాన్ లో కూడా రిలీజ్ చేశారు. అక్కడ కూడా సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మహారాజ సీక్వెల్ అనగానే ఆ సినిమా లవర్స్ అంతా సూపర్ అనేస్తున్నారు. విజయ్ సేతుపతి కథల సెలక్షన్ మీద వాళ్లకి కాన్ఫిడెన్స్ ఉంది. అందుకే ఈ సినిమా కూడా తప్పకుండా సూపర్ హిట్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి పూరీ జగన్నాథ్ తో బెగ్గర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో పాటు ఒక వెబ్ సీరీస్ కు సైన్ చేసినట్టు తెలుస్తుంది. మహారాజ 2 సినిమా అనౌన్స్ మెంట్ తోనే సినిమాపై

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710